Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, సెప్టెంబరు 23, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నాగారం భూములపై నివేదిక ఇవ్వండి

ధిక్కరణ కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశం

మరో ధిక్కరణ కేసులో ఐఏఎస్, ఐపీఎస్‌లకు నోటీసులు



## 15 వేల కోట్ల స్థలాలు రక్షించాం




**హైదరాబాద్, సెప్టెంబర్ 22, (వాయిస్ టుడే)**

ఐటీ కారిడార్‌కు 10 కిలోమీటర్ల దూరంలో ఉండే గాజులరామారం ప్రాంతంలో ప్రభుత్వ భూములు భారీ స్థాయిలో ఆక్రమణలకు గురయ్యాయని హైడ్రా గుర్తించింది. మొత్తం 300 ఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా.. అందులో 100 ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. ఆ ఆక్రమించిన భూమిలో కొందరు 60 నుంచి 70 గజాలు, 80 గజాల పరిమాణంలో ఇళ్లు నిర్మించి, రూ.10 లక్షలకు విక్రయిస్తున్నట్టు హైడ్రా అధికారులు గుర్తించారు. ఆదివారం ఉదయం నుంచి అక్రమ నిర్మాల తొలగింపు పనులు చేపట్టిన హైడ్రా అధికారులు నివాసాల జోలికి వెళ్లకుండా ఆక్రమణల తొలగిస్తున్నట్లు చెప్పారు.గాజుల రామారంలో అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. సర్వే నంబర్ 307లో అక్రమంగా నిర్మించిన ఇళ్లను కూల్చివేసింది. ఆక్రమణదారుల చేతుల్లో దాదాపు రూ.4,500 నుంచి 5000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఉన్నట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసుల సహకారంతో

(మిగతా 2వ పేజీలో)

## జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు పండుగే.. పండుగ




హైదరాబాద్ , సెప్టెంబర్ 22 : జీఎస్టీ రేట్ల తగ్గింపుతో సామాన్య ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆనంద పడుతున్నారు. సామాన్య ప్రజలకి ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం GST రేట్లను తగ్గించింది. అలాగే తగ్గించిన GST రేట్లు సోమవారం నుండి అమలు లోకి వచ్చాయి. GST కేవలం రెండు శ్లాబ్‌లలో 5% లేదా 18% మాత్రమే ఉంటుంది.

**చౌకగా లభించే వస్తువుల జాబితా...**

పాశ్చురైజెడ్ పాలు, వెన్న, నెయ్యి, వెన్న నూనె, పాల స్ప్రెడ్‌లు, పనీర్ (చీజ్), పనీర్, రోటీ, చపాతీ, పాపడ్, పాస్తా, నూడుల్స్, కౌస్కాస్, పేస్ట్రీలు, కేకులు, బిస్కెట్లు, కార్న్ ఫ్లెక్స్, స్టీల్ గిన్నెలు, నమ్కీన్, భుజియా, మిక్షర్ (ప్యాకేజ్ చేసినవి), సాస్‌లు, మసాలాలు, మసాలా పొడి, టీ, కాఫీ పౌడర్, షికోరి కాఫీ గింజలు, జామ్, జెల్లీ, మార్మాలాడే, కొబ్బరి నీళ్లు (ప్యాక్ చేసినవి), కండెన్సుడ్ పాలు, టూత్ బ్రష్, డెంటల్-ప్లేట్ బ్రష్, టూత్‌పేస్ట్, పళ్ళ పొడి, టాయిలెట్ సబ్బు, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్, షేవింగ్ లోషన్, ఆఫ్టర్ షేవ్, నేప్కిన్లు, పిజ్జా బ్రెడ్, పరాతా, పరోటా బ్రెడ్, మట్టి గిన్నెలు, సిరామిక్ టేబుల్‌వేర్, కిచెన్‌వేర్, డ్రై ఫ్రూట్స్ ఖర్జూరాలు, అంజూర పండ్లు, పైనాపిల్, అవకాడో, మామిడి (ఎండినవి), సిట్రస్ పండ్లు (నారింజ, మాండరిన్లు, ద్రాక్షపండు, నిమ్మకాయలు) , ఇతర డ్రై ఫ్రూట్స్, గింజల మిశ్రమాలు (చింతపండు తప్ప), బ్రెజిల్ గింజలు, చక్కెర స్వీట్స్, చాక్లెట్, ఇతర బేకర్ల ఉత్పత్తులు, ఐస్ క్రీం, సూప్‌లు, రసం, టమోటా, పుట్టగొడుగుల నిల్వలు, వెనిగర్లో నానపెట్టిన కూరగాయలు, ఈస్ట్, బేకింగ్ పౌడర్, టెక్చ్సురైజ్డ్ వెజిటబుల్ ప్రోటీన్, ఎక్స్‌ట్రూడెడ్ నమ్‌కీన్, కొబ్బరి వెన్న, కొబ్బరి నూనె,కొబ్బరి పొడి, మాల్ట్-బార్లీ, కూరగాయల రసాలు, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్, టెలివిజన్ సెట్లు (అన్ని సైజులు) , ఎయిర్ కండిషనర్, మైక్రోవేవ్ ఓవెన్, ఇండక్షన్ కుక్కర్, రైస్ కుక్కర్, హీటర్, గ్రైండర్, మిక్సర్, జ్యూసర్, కుట్టు మెషిన్, వాక్యూమ్ క్లీనర్, ఇస్త్రీ పెట్టె, హెయిర్ డ్రైయర్, హెయిర్ స్ట్రెయిట్నర్, ఎలక్ట్రిక్ షేవర్, రూ.2500లోపు ఉన్న చెప్పుల ధర, కార్పెట్, వెదురు, మెటల్ ఫర్నిచర్, చెక్క ఫర్నిచర్, ప్లాస్టిక్ మోల్డెడ్ ఫర్నిచర్, గ్లాస్ గాజులు, కొవ్వొత్తులు, గొడుగులు, హ్యాండ్‌క్రాఫ్ట్ హ్యాండ్‌బ్యాగులు, పౌచ్‌లు, పర్సులు, హ్యాండ్‌బ్యాగులు, షాపింగ్ బ్యాగులు, చేతితో తయారు చేసిన

(మిగతా 2వ పేజీలో)

## నళినికి మద్దతుగా నిలిచిన బిజెపి బృందం

ఇప్పటికైనా ఆమె రిటైర్మెంట్ ప్రయోజనాలను విడుదల చేయాలి

ఆమెను మానసిక వేదన నుండి బయటకు తీసుకోవాలని డిమాండ్

భువనగిరి నళిని స్వగృహానికి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు బృందం



హైదరాబాద్ సెప్టెంబర్ 22 : బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాజీ డీఎస్పీ నళినిని ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నళిని గారి ఆరోగ్య పరిస్థితి, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి , మాజీ ఎంపీ, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బూర నర్సయ్య గౌడ్ , సీనియర్ నాయకులు గూడూరు నారాయణ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ,

(మిగతా 2వ పేజీలో)

## అరకెపూడి స్థలాలు అడ్డుకుంటారా?: కవిత ధ్వజం



**హైదరాబాద్, సెప్టెంబర్ 22, (వాయిస్ టుడే)**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గాజుల రామారం, బాలయ్యబస్తీ, గాలీపోచమ్మ బస్తీలలో ఉన్న సర్వే నంబర్లు 307, 329/1, 342 పరిధిలో హైడ్రా కూల్చివేతలను మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి పెద్దవాళ్లు చేసిన కబ్జాలు, ఆక్రమణలు కనపడవా.. పేదల ఇండ్ల మీదకు వచ్చి కూల్చడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి దమ్ముంటే కనుక బడాబాబులు చేసిన కబ్జాలు, అక్రమ నిర్మాణాలను ముందుగా కూల్చాలని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు హైడ్రా సిబ్బంది అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. కూల్చివేతలతో నివాసాలు, తమ షెడ్లు కోల్పోయి బాధపడుతున్న వారిని మాజీ ఎమ్మెల్సీ కవిత సోమవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై ఆమె తీవ్ర విమర్శలు చేశారు.గాజుల రామారం బస్తీలో పేదల ఇళ్లను కూల్చివేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కవిత విమర్శించారు. పేదల ఇళ్లను కూల్చడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. పండగ పూటలోనూ ఈ ప్రభుత్వం పేదల జీవితాల్లో చీకట్లు నింపుతోంది. పేద ప్రజలపై

(మిగతా 2వ పేజీలో)


## సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు

**హైదరాబాద్ సెప్టెంబర్ 22, (వాయిస్ టుడే)**

తెలంగాణ రాజకీయాల్లో ఏం జరగబోతోంది? ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతవరకు వచ్చింది? మూడు అడుగులు ముందుకు నాలుగు అడుగులు వెనక్కి అన్నచందంగా మారిందా? ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెయ్యబోతోంది? ఈ కేసును సీబీఐకి ఇవ్వనుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ నుంచి సీబీఐకి మరో కేసు బదిలీ కానుందా? ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించే యోచనలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసుపై ఇప్పటికే విచారణ చేపట్టి కీలక ఆధారాలు

(మిగతా 2వ పేజీలో)





## హైకోర్టు ఆదేశాలు మీకు పట్టవా

**హైదరాబాద్ సెప్టెంబర్ 22, (వాయిస్ టుడే)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై బుల్డోజర్లతో దాడులు చేస్తోందని, ఇది పూర్తిగా హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సెలవు దినాల్లో ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినా, ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.గాజులరామారంలో నిన్న పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "హైకోర్టుకు సెలవు ఉన్న రోజు చూసి మరీ పేదల ఇళ్లను కూల్చివేశారు. ఈ హైడ్రా బుల్డోజర్ కేవలం పేదల ఇళ్లపైకే వెళుతుంది తప్ప, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న పెద్దల జోలికి వెళ్లదు" అని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి సోదరుడితో పాటు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి వంటి వారు ప్రభుత్వ భూముల్లో, చెరువు శిఖంలలో నిర్మాణాలు చేసినా వాటిని ఎందుకు కూల్చడం లేదని ఆయన ప్రశ్నించారు.గాజులరామారంలో జరిగిన కూల్చివేతల్లో తమ పార్టీ కార్యకర్త సర్దార్ ఇంటిని కూడా పడగొట్టారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేసిన ఆ ఇంటిని తిరిగి నిర్మించి ఇచ్చే పూర్తి బాధ్యత తాను స్వీకరిస్తున్నానంటూ ఆయన భరోసా ఇచ్చారు. "గాజులరామారంలో ఇళ్లు కూల్చారు, రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకి కూడా రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమంటే మన ఇళ్లను కూలగొట్టడానికి లైసెన్స్ ఇచ్చినట్లే" అని ఆయన వ్యాఖ్యానించారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని, ఇక ఆ పార్టీ సినిమా అయిపోయిందని కేటీఆర్ విమర్శించారు.

## హెచ్1బీ వీసా ఫీజు ఎఫెక్ట్.. ఐటీ షేర్లపై అమ్మకాల ఒత్తిడి.. నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు




న్యూ డిల్లీ సెప్టెంబర్ 22 : నూతన హెచ్1బీ వీసా దరఖాస్తులపై లక్ష డాలర్ల (సుమారు రూ.88 లక్షలు) ను ఐటీ కంపెనీలు చెల్లించాలని అమెరికా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో.. ఐటీ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. సోమవారం మధ్యాహ్నం 12.25 గంటల సమయంలో సెన్సెక్స్ 184 పాయింట్ల నష్టంతో 82,441 వద్ద.. నిఫ్టీ 31 పాయింట్లు క్షీణించి 25,295 వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ కూడా కాస్తపడిపోయి 88.20కి చేరింది. ఇక నిఫ్టీ సూచీలో హీరో మోటోకార్ప్ లిమిటెడ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ట్రెంట్, ఆసియన్ పెయింట్స్, టాటా మోటార్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి.టెక్ మహీంద్రా, టీసీఎస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్స్, లార్సెన్ స్టాక్స్ నష్టాల్లో కొనసాగుతున్నాయి. టెక్ మహీంద్రా షేర్లు ఆరు శాతం పడిపోగా.. ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు కూడా అదే బాటలో ఉన్నాయి. హెచ్1బీ వీసా కొత్త నిబంధన భారతదేశపు ఐటీ రంగాన్ని కలవరపెడుతున్నది.



## కవితకు కేసీఆర్ పిలుపు?


హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా కల్వకుంట్ల కవిత వ్యవహారం హాట్ టాపిక్ అయింది. భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోయిన తర్వాత, చోటు చేసుకున్న పరిణామాలు ఆ పార్టీ అధినేత కేసీఆర్ ను మరింత ఇబ్బంది పెడుతున్నాయి. అధికారంలో ఉన్న సమయంలో విపక్షాలను నానా ఇబ్బందులు పెట్టిన బిఆర్ఎస్, ఇప్పుడు కుటుంబ సమస్యలతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. కవితను శాంతింప చేయాలని కేసీఆర్ ఎన్నిసార్లు ప్రయత్నాలు చేసినా సరే లాభం లేకుండా పోయింది. నేరుగా మాజీ మంత్రి హరీష్ రావు ను లక్ష్యంగా చేసుకుని కవిత విమర్శలు చేశారు. దీనితో కవితను కేసీఆర్ సస్పెండ్ చేయాల్సిన పరిస్థితి

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

మంగళవారం,
సెప్టెంబరు 23, 2025

# 15 వేల కోట్ల స్థలాలు రక్షించాం




గాజులరామారంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. హైడ్రా అధికారుల చర్యలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. తాము లక్షల్లో డబ్బులు చెల్లించి ఇంటిని కొనుక్కున్నామని, అమ్మినవారిపై చర్యలు తీసుకోవడానికి బదులుగా తమ నివాసాలను కూల్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. హైడ్రా చర్యలను నిరసిస్తూ చిన్న పిల్లలతో కలిసి జేసీబీ వాహనాలకు అడ్డుగా నిలబడి వారిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం గాజులరామారంలో మొత్తం 300 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా, ఇందులో 100 ఎకరాలు ఇప్పటికే ఆక్రమణకు గురైనట్లు హైడ్రా స్పష్టం చేసింది. వంద ఎకరాల్లో అక్రమ కట్టడాల కూల్చివేత అనంతరం మిగిలిన 200 ఎకరాల భూమిని సైతం కాపాడేందుకు హైడ్రా రూ.15 వేల కోట్ల విలువ గల 300 ఎకరాల భూమికి కంచె వేయాలని యోచిస్తోంది. గాజులరామారం, ఐటీ కారిడార్‌కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. గతంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, TGISC, %హెచ్ఎండీయే, హౌసింగ్ బోర్డు వంటి సంస్థలకు గత ప్రభుత్వాలు భూములు కేటాయించినా, వాటిని అభివృద్ధి చేయకపోవడంతో కొందరు కబ్జాదారులు గ్రూపులుగా ఏర్పడి ఆ భూములను ఆక్రమించారు. కొందరు నేరుగా ప్లాట్లు విక్రయించగా, కొందరు చిన్న ఇండ్లు కట్టి బడ్జెట్ ధరలలో అమ్మేస్తున్నారు.

### కేవలం 4 ఏళ్లలోనే 100 ఎకరాల భూమి కబ్జా

కేవలం 3, 4 ఏళ్లలోనే 103 ఎకరాల భూమిని ఆక్రమించారని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో ఎకరా మార్కెట్ విలువ రూ.40 నుండి రూ.50 కోట్లు ఉంది. దాంతో ఆక్రమణలో ఉన్న భూముల విలువ రూ.4,500 నుంచి 5000 కోట్ల మధ్య ఉంటుందని తెలిపారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం, చింతల్ పరిసరాల్లో ఉండే వారిని తక్కువ ధర అని ఆకర్షించి సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి అమ్ముతున్నారు. తమకు రెవెన్యూ, విద్యుత్ శాఖలకు చెందిన అధికారుల నుంచి పర్మిషన్ వచ్చిందని, బిల్లులు ఉన్నాయని బాధితులు చెబుతున్నారు. తక్కువ ధరలకే ఇంటిని సొంతం చేసుకోవాలని కొంతమంది అప్పులు చేసి మరీ ఇళ్లు కొనుగోలు చేస్తున్నారు. కబ్జా భూములపై ఫోకస్ చేసిన హైడ్రా అధికారులకు ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో గాజులరామారంలో ప్రభుత్వ భూమి కబ్జా, అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టారు. అయితే వీటిని విక్రయించిన కబ్జాదారులతో పాటు పర్మిషన్లు ఇచ్చిన అధికారులు, సిబ్బందిపై ముందుగా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆ ప్రాంత వాసులు హైడ్రా అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# అరకెపూడి స్థలాలు అడ్డుకుంటారా?: కవిత ధ్వజం

ఇలాంటి చర్యలు సరికాదన్నారు. అమాయక ప్రజల ఇండ్లను కూల్చి, వారి రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘన:

కోర్టు ఉత్తర్వులు అమలు చేయకుండా, శనివారం, ఆదివారం వంటి వారాల్లో హైడ్రా అధికారులు కూల్చివేతలు జరపడాన్ని కూడా కవిత విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను పరిగణలోకి తీసుకోకుండా తమ ఇష్టరీతిన పేదల ఇళ్ళను కూల్చుతోందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### అరికెపూడి గాంధీ భూమి స్వాధీనం చేసుకోండి

ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే అరికెపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలని కవిత సవాల్ విసిరారు. ముందస్తు సూచనలు, నోటీసులు లేకుండా కూల్చివేతలు చేపట్టడం సరికాదన్నారు. పేదలను, చిన్న పిల్లలను కూడా బయటకు పంపి వారి ఇళ్ళను కూల్చడం హేయమైన చర్యగా అభివర్ణించారు.నిరుపేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు కట్టించి ఇచ్చిన తరువాతే ఈ నిర్మాణాలను కూల్చాలని కవిత డిమాండ్ చేశారు. వారికి వసతి ఏర్పాట్లు చేయకుండా అక్రమ నిర్మాణాలు తొలగించడం సరికాదన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు కట్టించి ఇస్తామంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చాక మాత్రమే, వారి షెడ్లు, నిర్మాణాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. లేదంటే, పేదల పక్షాన నిలిచి తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని కవిత హెచ్చరించారు. గాజులరామారం పరిధిలో 300 ఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా.. గత కొన్నేళ్లలో 100కు పైగా ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. కొందరు నేతలు, అధికారులు ఆ భూములను కబ్జా చేసి ప్లాట్లు చేసి విక్రయించారని, కొందరు ఫ్లాట్లు కొట్టి విక్రయించి సొమ్ము చేసుకున్నారని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఆ భూముల విలువ ఎకరం రూ.40 నుంచి రూ.50 కోట్ల వరకు పలుకుందన్నారు. వాటి విలువ రూ.15000 కోట్లు కాగా, అందులో రూ.5000 కోట్ల విలువైన భూమి కబ్జా అయిందని, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటున్నామని హైడ్రా కమిషనర్ ఆదివారం మీడియాకు తెలిపారు.

# హైవే పనుల్లో అలసత్వం వద్దు

**భూసేకరణ, పరిహారం పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదు**

**కలెక్టర్లు, ఆర్డీవోలకు సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక...**

**అక్టోబర్ కల్లా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం**

**ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాల పనులు**

**ఒకేసారి ప్రారంభించాలని ఎన్‌హెచ్ఏఐకి విజ్ఞప్తి**

**పలు ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష**



హైదరాబాద్: జాతీయ రహదారులకు సంబంధించిన భూ సేకరణ, పరిహారం ఖరారు, పంపిణీ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లపై వేటు వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. చిన్న చిన్న కారణాలతో పలు రహదారుల పనుల్లో జాప్యం జరగడం సరికాదని అన్నారు. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబర్ నెలాఖరుకల్లా కచ్చితంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని, అదే సమయంలో రోడ్ల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించడం ద్వారా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సోమవారం సచివాలయంలో.. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపై జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్)తో పాటు ఇతర శాఖలు, ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రహదారులకు భూ సేకరణ, పరిహారం పంపిణీలో జాప్యంపై జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రశ్నించారు. 'కాలా'(కాంపిటెంట్ అథారిటీ ఫర్ ల్యాండ్ అక్విజిషన్) నుంచి నిధుల విడుదలలో జాప్యం జరుగుతోందని వారు చెప్పారు. అయితే ఎన్‌హెచ్ఏఐ అధికారులు నిధులు వెంటనే విడుదల చేస్తున్నామని, కలెక్టర్లు పనులు త్వరగా చేయాలని అన్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం.. కలెక్టర్లు, సంబంధిత ఇతర అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్లు చెప్పగా, వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ రామకృష్ణారావును ఆదేశించారు.

### ఎప్పటికప్పుడు కొత్త కొర్రీలెందుకు?

ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగంపై కేంద్రం లేవనెత్తిన ప్రతి సందేహాన్ని నివృత్తి చేస్తున్నా ఎప్పటికప్పుడు కొత్త సమస్యలను ఎందుకు లేవనెత్తుతున్నారని ఎన్‌హెచ్ఏఐ అధికారులను సీఎం ప్రశ్నించారు. సందేహాలన్నింటినీ ఒకేసారి పంపాలని సూచించారు. ట్రిపుల్ ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలను వేర్వేరు ప్రాజెక్టులుగా చూడొద్దని, రెండింటికీ ఒకే జాతీయ రహదారి నంబరు కేటాయించాలని, వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో పనులు ప్రారంభించాలని కోరారు.

### వెంటనే అనుమతులివ్వండి

భారత్ ఫ్యూచర్ సిటి–అమరావతి–మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులను ముఖ్యమంత్రి కోరారు. ఈ రహదారికి సమాంతరంగా రైలు మార్గం కూడా నిర్మించాలని, బెంగళూరు%–%శంషాబాద్ ఎయిర్‌పోర్ట్–అమరావతి మధ్య రైలు మార్గం అవసరమని అన్నారు. హైదరాబాద్%–%శ్రీశైలం మార్గంలో రావిర్యాల–మన్ననూర్ ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం కోరారు. హైదరాబాద్–మంచిర్యాల–నాగ్‌పూర్ నూతన రహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలనే అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. పలు జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి అటవీ, పర్యావరణ శాఖ అభ్యంతరాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు.

### 'వన్య ప్రాణులు లేనిచోట కూడా ఆ చట్టం అమలు'

2002 నుంచి 2022 వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అట వీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని, దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాథ్‌కుమార్ చెప్పగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. అవసరమైనచోట అడవి పెంపకానికి ప్రత్యామ్నాయ భూమిని ఇస్తామని, దీనిపై కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, భూపేందర్ యాదవ్‌లతో భేటీ అవుతానని తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టం అమలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇలావుండగా..తమ కార్యాలయ నిర్మాణానికి హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమి కేటాయించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రిని కోరగా, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర అధికారులకు సూచించారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు శేషాద్రి, శ్రీనివాసరాజు, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు పండుగే.. పండుగ

శాలువాలు, టోపీలు, పెన్సిళ్లు, క్రేయాన్లు, పాస్టెల్లు, సుద్ద, రబ్బరు బ్యాండ్లు, ట్రైసైకిళ్లు, స్కూటర్లు, పెడల్ కార్లు, బొమ్మలు, ప్లేయింగ్ కార్డ్స్, చెస్ బోర్డు, క్యారమ్ బోర్డు, ఎడ్యుకేషనల్ టాయ్స్, పేపర్‌బోర్డ్, వ్యక్తిగత ఉపయోగం కోసం అన్ని మందులు, డయాగ్నస్టిక్ కిట్లు, రియాజెంట్లు, ఫీడింగ్ బాటిళ్లు, సర్జికల్ చేతి గ్లవుజులు, కాంటాక్ట్ లెన్సులు, టాల్కమ్ పౌడర్, ఫేస్ పౌడర్, సిమెంట్, జనపనార, వరి పొట్టు, జిప్సం, సిసల్, బాగస్సే, పత్తి కాండాలు, సిరామిక్ బిల్డింగ్ బ్రిక్స్, బ్లాక్స్, టైల్స్, తబలా, మృదంగం, వీణ, సితార్, ఫ్లూట్, షెహనాయ్, ఢోలక్, సైకిల్, డిష్ వాషర్, బైక్స్ (350cc వరకు), స్కూటర్లు, మోపెడ్‌లు, ఆటో, ఈ–రిక్షా,కార్లు (చిన్న ఇంకా మధ్య), విద్యుత్ వాహనాలు, అంబులెన్స్, బస్సులు, ట్రక్కులు, టైర్లు, ట్రాక్టర్ విడి భాగాలు, అగ్గిపుల్లలు ఇంకా కొన్ని ఇతర ఉన్నాయి.

### ఇవి పెరిగాయి వస్తువుల ధరలు

పాన్ మసాలా, అన్ని ఫ్లేవర్స్ లేదా స్వీట్ వాటర్, ఆల్కహాల్ లేని పానీయాలు, కార్బోనేటేడ్ పండ్ల పానీయాలు, కెఫిన్ ఉన్న పానీయాలు, మొక్కల ఆధారిత పాల పానీయాలు, ముడి పొగాకు, పొగాకు ఉన్న ఉత్పత్తులు, సిగార్లు, సిగరెట్లు పొగాకు/నికోటిన్ ఉత్పత్తులు, బొగ్గు, బ్రికెట్లు, బొగ్గుతో తయారైన ఘన ఇంధనాలు, లిగ్నైట్, మెంథాల్ ఉత్పన్నాలు, బైక్స్ (350cc పైన), SUVలు, లగ్జరీ కార్లు, రివాల్వర్లు ఇంకా పిస్టల్స్, ప్రైవేట్ జెట్‌లు, వ్యాపార విమానాలు, హెలికాప్టర్లు, షిప్స్ ఉన్నాయి.

# నళినికి మద్దతుగా నిలిచిన బిజెపి బృందం


ఇతర సీనియర్ నాయకులు ఉన్నారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూనళిని తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీస్ ఫోర్స్‌లో ఉన్నప్పటికీ జై తెలంగాణ నినాదంతో ఉద్యమానికి మద్దతు ఇచ్చి రాజీనామా చేశారన్నరు.నళిని రాజీనామా తర్వాత డిపార్ట్‌మెంట్ సస్పెండ్ చేసింది, కానీ ఇప్పటి వరకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయలేదు.గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నళిని గారిని ఇబ్బందులకు గురిచేసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ, బెనిఫిట్స్ ఇంకా రిలీజ్ చేయలేదు.నళిని గారు 16 పేజీలలో రిపోర్ట్ సబ్మిట్ చేసి పరిస్థితులను వివరించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇతర కారణాలు చెబుతూ బెనిఫిట్స్ విడుదల చేయడం లేదు. ఫలితంగా నళిని గారు మానసిక వేదనకు గురయ్యారు. ఆరోగ్యం క్షీణించింది.ఇటువంటి పరిస్థితుల్లో నళిని కి మద్దతుగా నిలుస్తూ... బిజెపి బృందం ఆమెను పరామర్శించడం జరిగింది. నళిని గారు రిటైర్మెంట్ వేతనం, ఇతర అధికారిక ప్రయోజనాలను సమాజ సేవ కోసం వినియోగిస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రిటైర్మెంట్ ప్రయోజనాలను విడుదల చేసి, ఆమెను మానసిక వేదన నుండి బయటకు తీసుకోవాలి.ఒకవేళ ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ కోరితే, ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం కలిసేలా ప్రయత్నిస్తా నన్నారు.

# సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు

సేకరించింది సిట్. సీబీఐ రంగంలోకి దిగితే వేగంగా దర్యాప్తు జరగడం ఖాయమని అధికారులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిట్ విచారణ చేయడంతో అధికారులు సహకరించలేదని, అదే సీబీఐ అయితే కచ్చితంగా ఈ కేసు కొలిక్కి వస్తుందని అంటున్నారు. దీనిపై ఈ వారం లేకుంటే వచ్చేవారంలో ప్రభుత్వ నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అదే జరిగితే అప్పటి ప్రభుత్వ పెద్దలకు కష్టాలు తప్పవని అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. ఈ వ్యవహారంలో జడ్జిలు, రాజకీయ నేతలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాప్ అయ్యాయి. చాలామంది సిట్ ముందుకు వచ్చి చెప్పాల్సినవన్నీ చెప్పారు. ఇప్పుడు ఏం చేసినా రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఓపెన్ గా చెబుతున్నారు. అదే సీబీఐకి అప్పగిస్తే ఏ సమస్యా ఉందని కొందరు అధికారుల మాట.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కాళేశ్వరం మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసుని సీబీఐకి అప్పగించవచ్చని అంటున్నారు. అదే జరిగితే తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు చోటు చేసుకోవడం ఖాయం. ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇస్తారనే విషయం తెలియగానే బీఆర్ఎస్ నేతలు అలర్ట్ అయ్యారు. దీనిపై నేతలు అంతర్గతంగా చర్చించుకోవడం మొదలైంది. ఈ కేసులో సీబీఐ దిగితే పార్టీ పనైపోయినట్టేనని అంటున్నారు. రానున్నరోజుల్లో ఫోన్ ట్యాపింగ్ కేసుపై ప్రభుత్వం ఎలా అడుగులు వేస్తుందో చూడాలి. తెలంగాణ రాష్ట్రం నుంచి సీబీఐకి మరో కేసు! ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించే యోచనలో తెలంగాణ ప్రభుత్వం. ఈ కేసుపై ఇప్పటికే విచారణ చేపట్టి కీలక ఆధారాలు సేకరించిన సిట్. కేసుకు సంబంధించి పలువురిని విచారించిన సిట్. ఇప్పటికే కాళేశ్వరం కేసుని సీబీఐకి ప్రభుత్వం అప్పగించింది.

# కవితకు కేసీఆర్ పిలుపు?

ఏర్పడింది. ఇక ఇప్పుడు కవిత జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందంటూ కూడా ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి అప్రమత్తమైంది. కవిత పోటీ చేస్తే ఖచ్చితంగా తమ పార్టీ ఓట్లు చీలుతాయి అనే భావనలో ఆ పార్టీ అధిష్టానం ఉంది. తెలంగాణ జాగృతి నుంచి కవిత మాజీ ఎమ్మెల్సీ అలీ ఖాన్ ను పోటీలో నిలబెట్టే అవకాశం ఉందంటూ వార్తలు వస్తున్నాయి. దీనితో మాజీ సీఎం కేసీఆర్ కవితను ఎర్రవల్లి ఫామ్ హౌస్ కు పిలిచినట్లు సమాచారం. ఆమెతో చర్చలు జరపాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. కవితను పోటీ నుంచి తప్పిస్తే తమకు ఎటువంటి ఇబ్బంది ఉండదు అనే భావనలో కూడా బీఆర్ఎస్ నాయకత్వం ఉంది. ఒకవేళ కవిత పోటీ చేస్తే పార్టీ ఓట్లు చీలడమే కాకుండా అది అధికార పార్టీకి లాభం చేసే అవకాశం ఉండవచ్చు అంటూ రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కవితకు పడటం సంగతి పక్కనపెడితే, బీఆర్ఎస్ ఓట్లు మాత్రం కవితకు కొంత పడే అవకాశాలు జూబ్లీహిల్స్ లో ఉన్నాయి. రెండు మూడు రోజుల్లో కవితతో కేసీఆర్ చర్చలు జరిపి, ఆమెను శాంతింప చేస్తారంటూ కూడా ప్రచారం జరుగుతోంది. కవితతో కేటీఆర్ మాట్లాడే ప్రయత్నం చేసిన లాభం లేకుండా పోయిందని, అందుకే కేసిఆర్ నేరుగా రంగంలోకి దిగారు అంటున్నాయి ఆ పార్టీ వర్గాలు. ఇక బీహార్ అసెంబ్లీ ఎన్నికల తో పాటుగా ఉప ఎన్నికలు జరిగే అవకాశం కనబడుతోంది. నవంబర్ లేదా డిసెంబర్ లో ఎన్నికలను నిర్వహించనుంది కేంద్ర ఎన్నికల సంఘం.



# నాగారం భూములపై నివేదిక ఇవ్వండి

**ధిక్కరణ కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశం**

**మరో ధిక్కరణ కేసులో ఐఏఎస్, ఐపీఎస్‌లకు నోటీసులు**

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని గైరాన్ సర్కారీ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఆదేశించినా.. ఉత్తర్వులను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని జూన్‌లో తాము ఆదేశించినా.. ఇప్పటివరకు ఎందుకు సమర్పించలేదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ప్రశ్నించింది. తదుపరి విచారణను అక్టోబర్ 10వ తేదీకి వాయిదా వేస్తూ.. ఆలోగా నివేదిక అందజేయాలని తేల్చిచెప్పింది. నిర్మాణాలు కొనసాగించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన మరో ధిక్కరణ పిటిషన్‌లో ప్రతివాదులైన ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఇతరులకు నోటీసులు జారీ చేసింది. నాగారం గ్రామంలోని సర్వే నంబర్ 181, 182, 194, 195లోని గైరాన్ భూములను కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లు, వారి బంధువులు అక్రమంగా కొనుగోలు చేశారని గతంలో బిర్లా మల్లేశ్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఆ భూములను విక్రయించడం, బదిలీ చేయడం, నిర్మాణాలు చేపట్టడం సహా ఎలాంటి మార్పులు చేయవద్దని ప్రతివాదులకు తేల్చిచెప్పడం తెలిసిందే. న్యాయస్థానం ఉత్తర్వులున్నా వివాదాస్పద భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని మల్లేశ్ హైకోర్టులో ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. జూన్‌లో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు.. రెండు వారాల్లో పిటిషనర్ లేవనెత్తిన అంశాలకు సమాధానమిస్తూ నివేదిక అందజేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అయినా ఇప్పటివరకు కలెక్టర్ నివేదిక దాఖలు చేయలేదంటూ మహేశ్ మరో ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ కె.లక్ష్మణ్ సోమవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. కోర్టు రెండు వారాలు గడువు ఇచ్చి దాదాపు మూడు నెలలు కావస్తున్నా కలెక్టర్ ఇప్పటివరకు నివేదిక అందజేయలేదన్నారు. ఇది న్యాయస్థానం ఉత్తర్వుల ధిక్కరణే అవుతుందని చెప్పారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. అక్టోబర్ 10లోగా నివేదిక దాఖలు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. తొలి ధిక్కరణ పిటిషన్‌లో ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ.. విచారణ వాయిదా వేశారు.

# గాజులరామారం డివిజన్లో నిన్న హైడ్రా అధికారులు నిర్మాణాలను తొలగించి నిరుపేదలను రోడ్డున పడేసారు

### ఆ ప్రాంతాన్ని బిజెపి నాయకులతో కలిసి సందర్శించిన్న పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్22( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లో నిన్న హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించి నిరుపేదలను రోడ్డున పడేసారని తెలుసుకొని లిమల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఆ ప్రాంతాన్ని బిజెపి నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది.

బాధిత కుటుంబాలను ఓదార్చి వారికి అండగా నిలుస్తామని చెప్పడం జరిగింది కబ్జాదారులను వెంటనే అదుపులోకి తీసుకొని వారి ఆస్తులను జప్తు చేయాలని కోరడం జరిగింది. ప్రభుత్వం ఆలోచనహితమైన పనులు చేస్తుందని మండిపడ్డారు. కబ్జాదారులు రెవెన్యూ అధికారుల ప్రోత్సాహంతోనే ఈ నిరుపేదలు రోడ్డున పడడానికి కారణం అన్నారు, కబ్జాలో మొదట్లోనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని ఉంటే ఈరోజు ఈ నిరుపేదలు రోడ్డున పడే దుస్థితి ఉండేది కాదు కదా అన్నారు.

రెవెన్యూ అధికారులు ఈ ప్రాంతంలో కబ్జాలు జరుగుతూ ఉంటే ఆనాడు కళ్ళు మూసుకున్నారా ఇన్ని రూములు కట్టే దాకా ఎలా ఊరుకున్నారు ఇది నిజంగా ప్రభుత్వ స్థలమే అయ్యుంటే ఇన్ని రూములు కట్టే వరకు రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారు. ఎమ్మార్వో కార్యాలయానికి ఒక కిలోమీటర్ దూరంలో నిజంగా కబ్జాలు జరిపి ఉంటే వారికి ఆనాడు కనిపించలేదా, లేక ఈ కబ్జాలను రెవెన్యూ అధికారులే కబ్జాదారులతో కలిసి ప్రోత్సహించారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపించే దీనికి సహకరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కబ్జాదారులను వెంటనే అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారించి నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.



ఈ కార్యక్రమంలో లిజిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి లి గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సతీష్ , మాజీ కౌన్సిలర్ రాజారెడ్డి , శివాజీ రాజు , జిల్లా ఉపాధ్యక్షులు గారిగే శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ , దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు కృష్ణారెడ్డి మరియు దుండిగల్ మున్సిపాలిటీ నాయకులు, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు ఎంఎస్ వాసు, రాష్ట్రం మాజీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ ,కుత్బుల్లాపూర్ అసెంబ్లీ మహిళా మోర్చా కన్వీనర్ నాగమణి , జిల్లా కౌన్సిల్ సభ్యులు పులి బలరాం, కంది శ్రీరాములు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు విజేందర్, జిల్లా ఓబీసీ నాయకులు మురళీకృష్ణ , డివిజన్ ప్రధాన కార్యదర్శి జ్ఞాని ఈశ్వర్ , మరియు సీనియర్ నాయకులు శ్రీనివాస్ పటేల్ , బండారి శ్రీధర్, లక్ష్మణ్ , శారద, గడ్డమీది భరత్ కుమార్,రాజు వీరాచారి,మంజునాథ్, తదితర బిజెపి నాయకులు



## బాలాత్రిపుర సుందరి దేవి అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 22( వాయిస్ టుడే) దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ%శీ% 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి గణేష్ నగర్ లో గణేష్ నగర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల ఉత్సవాలలో మొట్ట మొదటి రోజున బాలాత్రిపుర సుందరి దేవి అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.



## పటేల్ గూడలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్పూర్ : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్ధార్థ ఎంక్లేవ్ కాలనీలో మాజీ ఎంపీపీ దేవానందం 5 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. పటేల్ గూడ గ్రామ పరిధిలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి ప్రతీకగా పటేల్ గూడను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం,మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నితీశా శ్రీకాంత్, కాలనీ అసోసియేషన్ సభ్యులు.

## రుద్రారంలో ఘనంగా అటుకుల బతుకమ్మ పండుగ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రుద్రారంలో దేవీ నవరాత్రులు పురస్కరించుకుని ఘనంగా బతుకమ్మ వేడుకల్లో మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు. దేవీ నవరాత్రులు పురస్కరించుకొని నేడు రెండవ రోజు అటుకుల బతుకమ్మ వివిధ రకాలతో పూలతో అటుకుల బతుకమ్మను ఏర్పాటు చేసిన మహిళ విద్యార్థులు కాలనీ మహిళలతో కలిసి బతుకమ్మ ఆటపాట సంస్కృతి సాంప్రదాయ ప్రతీక బతుకమ్మ రెండవ రోజు అటుకుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో బతుకమ్మకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. తెలంగాణలో మహిళలందరూ పూలతో మాత్రమే జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ. ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా తెలంగాణ ప్రభుత్వానికి దక్కింది అన్నారు.

## నగరంలోని మలయాళీలకు ఓనం పండుగ శుభాకాంక్షలు

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్పల్లి, సెప్టెంబర్ 22(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మలయాళీల రాష్ట్ర పండుగ ఓనం పండుగ సందర్భంగా పండుగను కూకట్ పల్లి నియోజకవర్గంలో ఉన్న మలయాళీలు నవోదయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వారికి పండుగ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. దేశంలో అత్యధిక అక్షరాస్యత ఉన్న రాష్ట్రం కేరళ అని అలాంటి విద్యాధికులు ప్రపంచవ్యాప్తంగా తమ సేవలను అందించడం అభినందనీయమన్నారు. మలయాళీలు ఎక్కడికి వెళ్లినా అక్కడ స్థానికులతో సోదర భావంతో మెలగడం వారితో కలిసి పోవడం మంచి పరిణామం అన్నారు. కూకట్ పల్లి లోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ నివసిస్తున్న మలయాళీ సోదరులకు ప్రభుత్వ పరంగా ఎలాంటి అవసరం వచ్చినా వారికి సహాయ సహకారాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు. కేరళ వాసులు ఎక్కడికి వెళ్లినా వారి సంస్కృతిని కాపాడుకుంటూ ఉండటం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా మలయాళీ మహిళలు నిర్వహించిన ఆటపాటలు ఆహుతులను విశేషంగా అలరించాయి.కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సురేంద్రన్ బాబు, మేఘనాథ్ ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.




# రసాయన శాస్త్రంలో హరి గంగాధర్‌కు పీహెచ్ డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి కోట్ని హరి గంగాధర్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'క్యాన్సర్ నిరోధక ఏజెంట్లను లక్ష్యంగా చేసుకుని ఎపిడెర్మల్ గ్రోత్ ఫ్యాక్టర్ రిసెప్టర్ గా కొన్ని కొత్త ఫ్యూజ్డ్ హెటెరోసైక్లిక్ హైబ్రిడ్ అణువుల సంశ్లేషణ'పై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధన ఔషధ రసాయన శాస్త్రం, క్యాన్సర్ పరిశోధనలకు గణనీయంగా తోడ్పడుతుందన్నారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అన్నాప్రగడ రత్నమాల సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

డాక్టర్ గంగాధర్ సిద్ధాంతం నూతన సమ్మేళనాల నిర్మాణాత్మక ప్రాముఖ్యత, సంశ్లేషణ, రసాయన చర్య, జీవసంబంధ కార్యకలాపాలను నొక్కి చెప్పడం ద్వారా హెటెరోసైక్లిక్ కెమిస్ట్రీ రంగాన్ని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఫార్మాకోఫోర్ హైబ్రిడైజేషన్ విధానం ద్వారా రూపొందించబడిన కౌమరిన్-థియోజోలిడిన్-2,4-డయోన్-పైరజోల్ హైబ్రిడ్లు, 4-అజెండోల్-మోర్ఫోలిన్-1,3,4-ఆక్సాడియాజోల్ కంజుగేట్లు, కౌమరిన్-పైపెరాజైన్-1,2,3-ట్రయాజోల్ హైబ్రిడ్లకు సమర్థవంతమైన సింథటిక్ పద్ధతులను అభివృద్ధి చేయడంపై ఈ అధ్యయనం దృష్టి సారించిందన్నారు. ఈ నూతన అణువులలో చాలావరకు అద్భుతమైన క్యాన్సర్ నిరోధక చర్య, శక్తివంతమైన EGFR-లక్ష్య లక్షణాలను ఇన్ విట్రోలో ప్రదర్శించాయని, భవిష్యత్తు చికిత్సా ఏజెంట్లుగా పనిచేస్తాయని తెలియజేశారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ హరి గంగాధర్ను అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును కలిసిన మాగంటి వజ్రనాథ్

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) : బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు మాగంటి వజ్రనాథ్ , మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు గారిని జూబ్లిహిల్స్ బై ఎలక్షన్ నేపథ్యంలో కలవడం జరిగింది.. బై ఎలక్షన్ కు సంబంధించి అనేక విషయాలు చర్చించారు..డివిజన్ల వారిగా చేపడుతున్న అనేక కార్యక్రమాలను మాగంటి వజ్రనాథ్... హరీష్ రావు తెలిపారు. కార్యకర్తలను , నాయకులను ఏకతాటిపైకి తీసుకుని వచ్చి సమర్థవంతంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన హరీష్ రావు గారి దృష్టికి తీసుకుని వెళ్లారు..



## అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టంలోని కొత్త గుండ్ల పల్లి, శ్రీరామ్ నగర్ కాలనీల్లో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి ప్రత్యేక పూజల్లో కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి దీక్ష చేపట్టారు. శ్రీరామ్ నగర్ వాసులు అధిక సంఖ్యలో దీక్ష చేపట్టారు. ప్రతిరోజు అమ్మవారి అలంకరణలతో నవరాత్రులు దర్శనమిస్తుంది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతిరోజు అలంకరణ ధూప దీప నైవేద్యాలతో కొలుస్తారు. అధిక సంఖ్యలో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆశీస్సులు అందుకుంటారు.



## ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట బీసీ కాలనీలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బీసీ కాలనీలో అధిక సంఖ్యలో మహిళలు తీరక్క పువ్వులతో బతుకమ్మని పేర్చి గౌరమ్మ తల్లి ఉయ్యాల పాటలు పాడుతూ అలరించారు అధిక సంఖ్యలో మహిళలు ఒకే రంగు చీరలు ధరించి భక్తిశ్రద్ధలతో గౌరమ్మ పూజలు జరిపించారు. ఉయ్యాల పాటలతో కనువిప్పు చేశారు.

## గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నాయకుల నిరంకుశ పాలనకు నిలువెత్తు నిదర్శనం

### ఈ అమాయకపు ప్రజలు రోడ్డున పడటం

### కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 22( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ లో బాలయ్య నగర్, గాలిపోచమ్మ బస్తీ, అబిద్ బస్తీ, నర్సింహ బస్తీ, శివపురం, మిథులానగర్లో నిన్న హైడ్రా అక్రమకట్టడాలను కూల్చివేసిన అనంతరం నిరాశ్రయులైన ప్రజలు లికుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి నివాసం వద్దకు వచ్చి వారి ఆవేదనను వ్యక్తంచేస్తూ న్యాయం చెయ్యాలని మాజీ ఎమ్మెల్యే కోరడం జరిగింది.

అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నిరాశ్రయులైన ప్రజల ఆవేదన చూసి చాలా చింతించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకులు, నాయకులు అమాయకపు ప్రజలను ఆసరాగా తీసుకోని అనేక అక్రమాలకు పలుపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి అంటే ప్రజలందరిదీ అనే ఆలోచనను మర్చిపోయి భూ కబ్జాదారులతో భుజాలు కలిపి పేద ప్రజలకు అన్యాయం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి మరియు ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం జరిగేల కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు...

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 23 సెప్టెంబరు 2025

# నాలా పనులు పూర్తి చేయండి.. లేదంటే మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తాం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పూర్తి చేయకుండా జీహెచ్ఎంసీ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో నాలాను పరిశీలించారు. నాలా పక్కనే ఉన్న ఇల్లు కూలిపోవడంతో దానిని కూడా పరిశీలించారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, నాలాల పక్కన ఉన్న ప్రజల సమస్యలను అధికారులు పట్టించుకోవాలని సూచించారు.

రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినా అధికారులు పనులను మాత్రం మూడేళ్లైన పూర్తి చేయక పోవడంపై మండిపడ్డారు. నాలాను కబ్జా చేస్తున్న అధికారులు చూస్తూ ఊరుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు వెంటనే ఖబ్జాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నిధులున్నా పనులు చేయకపోగా నాలా స్థలాలు ఖబ్జా అవుతుంటే కూడా పట్టించుకోకపోవడం ఏమిటని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో జోనల్ కమీషనర్ కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాలా నిర్మాణ పనులను పూర్తి చేయకపోతే వచ్చే నెల 10 న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జోనల్ కమిషనర్ కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం హయాంలో పనులను, నిధులను మంజూరు చేసినా ఇంతవరకు పనులను పూర్తి చేయడం లేదని తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అల్లాపూర్ డివిజన్, బాలాజీనగర్ డివిజన్, బాలానగర్, ఫతే నగర్ డివిజన్లలో నాలా రిటైనింగ్ వాల్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం విడాలని అన్నారు. పలువురు కాలనీ వాసులతో ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్ తో చర్చించారు.



## భాగ్యలక్ష్మీ జువెలర్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జనసేన పార్టీ నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్ బి కాలనీ ఎంఐజీ –4, ధర్మరెడ్డి కాలనీ లో సురునార్ హనుమంత్ యాదవ్, బొంత వెంకట రమణ యాదవ్ ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా భాగ్యలక్ష్మీ జువెలర్స్ షాప్ ప్రారంభోత్సంలో హాజరైనారు. ఈ సందర్భంగా పశుపాద్ నాథ్ ట్రస్టు ఆశ్రమం వారు కె. వెంకటేశ్వర స్వామీజీ ప్రేమ కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్,పులగం సుబ్బు, సుర్నర్ యాదవ్, విట్టల్ తధితరులు పాల్గొన్నారు.



## శ్రీ నిమిషాంబిక మాతకు ప్రత్యేక పూజలు

### బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 22 బోడుప్పల్ : శరణ్ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ లో శ్రీ నిమిషంబికా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ వారితో పాటు మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహా,పుడ్లకండ్ల జంగా రెడ్డి మరియు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలిక మృతి

### బోడుప్పల్ సత్యా పాలి క్లినిక్‌లో ఘటన



వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 22 బోడుప్పల్ : మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మోతే మండలం బురకచర్ల గ్రామం చెందిన కొండ నాగరాజు గత సంవత్సర క్రితం తన భార్య పిల్లలతో బతుకుతెరువు నిమిత్తం సరూర్ నగర్ కి వచ్చి ఒక అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా పనిచేస్తూ ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. గత పది రోజులుగా తన పెద్ద కూతురైన కొండ హాసిని వయసు ఆరు సంవత్సరాలు జ్వరంతో బాధపడుతుండగా ఎన్ని హాస్పిటల్ కు చూపించిన తగ్గక పోవడంతో కొండా నాగరాజు, తమ్ముడైన కొండ వీరబాబు సూచన మేరకు బోడుప్పల్ రాజీవ్ నగర్ కాలనీలో ఉన్నటువంటి సత్యాపాలి క్లినిక్ తీసుకుని రమ్మనగా, తేదీ 21.09.2025 నాడు మధ్యాహ్నం 3 గంటలకు చికిత్స కొరకు చేర్పించడం జరిగింది, చికిత్స పొందుతూ కొద్దిసేపటికి ఆ బాలిక మృతి చెందినది. ఇదే విషయంపై కొండ నాగరాజు మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసి పోస్టుమార్టం రిపోర్ట్ మరియు డాక్టర్స్ రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుందని మేడిపల్లి SHO ఆర్. గోవింద రెడ్డి తెలిపారు.



## ఓపెన్ జిమ్‌లు డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవం

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 22 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ రాజేష్ నగర్ కాలనీ లో ఓపెన్ జిమ్ మరియు శివ దుర్గా కాలనీలో 40 లక్షల నిధులతో నూతన డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మరియు స్థానిక మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కొత్త చందర్ గౌడ్, రంగ బ్రహ్మన్న ,కొత్త గోపాల్ గౌడ్,కుర్రి శివశంకర్, ఏర్పుల మహేష్, రసాల కుమార్ యాదవ్,బింగి శ్రీకాంత్, గండు హరీష్, బింగి యోగేష్ యాదవ్, వివిధ కాలనీల ప్రెసిడెంట్,స్థానిక మహిళలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సీనియర్ల వేధింపులు తట్టుకోలేక విద్యార్థి మృతి



వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 22 మేడిపల్లి : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థి సూసైడ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లక్కారం గ్రామంకి చెందిన జాదవ్ సాయి తేజ (19) నారాపల్లి లోనీ ఒక ఇంజనీరింగ్ కాలేజీలో 2వ సంవత్సరం చదువుతు ఒక ప్రైవేట్ హాస్టల్లో నివసిస్తున్నాడు. తేదీ 21.09.2025 సాయంత్రం 5 గంటలకు తన తండ్రి ప్రేమ్ సింగ్ జాదవ్ కి ఫోన్ చేసి డబ్బులు అడగగా కొంత డబ్బు పంపినాడు. అదే రోజు రాత్రి 8 గంటల సమయంలో సాయి తేజ ఒక సెల్ఫీ వీడియో తీసి తన చావు కి కారణం తెలుపుతూ, తననీ చిన్న బాబు మరియు మరి కొంతమంది డబ్బు విషయంలో వేధిస్తున్నారని, అలాగే వాళ్ళ తాగిన బార్ బిల్ ను నాతో కట్టిపించరని వాళ్ళ వేధింపులు భరించలేక చనిపోతున్నానని తెలుపుతూ సెల్ఫీ వీడియో పంపడు ఇదే విషయంపై మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ప్రేమ్ సింగ్ ఫిర్యాదు చేయగా చిన్న బాబు మరియు అతని 8 మంది స్నేహితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల మరియు %దీమీ% సెక్షన్ ల కింద కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించడం జరిగింది. పోస్టుమార్టం నిర్వహించి మృతుని బాడీని వాళ్ల కుటుంబ సభ్యులకు అంతక్రియల నిమిత్తం అప్పగించడం జరిగింది. అదేవిధంగా నిందితుల కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, మేడిపల్లి సీఐ ఆర్.గోవిందా రెడ్డి తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి జిహెచ్ఎంసి ప్రాధాన్యం

### డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

### సికింద్రాబాద్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సువర్ణ



సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజల సమస్యలు పరిష్కరించడాని కే జిహెచ్ఎంసి ప్రాధాన్యత ఇస్తుందని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి చెప్పారు. సికింద్రాబాద్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సువర్ణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నగర డిప్యూటీ మేయర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల కారణంగా సర్కిల్ పరిధిలో రహదారులు, కాలువలు, బాక్స్ డ్రెయిన్ ఇతర మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటిని తక్షణమే మరమ్మతులు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం రోడ్లపై నీరు నిల్వ కాకుండా ఉండేలా పూడిత క్లీనింగ్, చెత్త తొలగింపు పనులను వేగవంతంగా చేపట్టాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు సూచించారు. రాబోయే బతుకమ్మ నవరాత్రుల పండగల సందర్భంగా బతుకమ్మ కోసం తాత్కాలిక కుంటలు లైటింగ్ శానిటేషన్ త్రాగునీటి సౌకర్యాలు వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పండగలో పాల్గొన్న మహిళలకు ఇబ్బందులు కలవకుండా చూడాలని వారి భద్రత సౌకర్యాలపై పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో, మౌలిక వసతుల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు.



## తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపం బతుకమ్మ పండుగ : కావ్య కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి చెప్పారు. సోమవారం తెలంగాణ ఆత్మగౌరవ బతుకమ్మ పండుగ సందర్భంగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు బౌద్ధ నగర్ డివిజన్లోని అశోక్ నగర్ లో బౌద్ధ నగర్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తిహర్షకిరణ్ ఆధ్వర్యం లో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కేంద్రమంత్రి వర్యులు , సికింద్రాబాద్ ఎంపీ జి.కిషన్ రెడ్డి సతీ మని కావ్యా కిషన్ రెడ్డి పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా కావ్య కిషన్ రెడ్డి మాట్లాడుతూ..మన తెలంగాణ పౌరుషాన్ని ఆనాటి వీర నారిమణులు పోరాటాలకు సంఘీభావంగా ఈనాడు బతుకమ్మను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మేకల కీర్తి హర్షకిరణ్ అభినందించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలతో బతుకమ్మ స్టెప్పులతో పాటలతో అందరితో కలవిడిగా పాల్గొనడం విశేషం. ఈ పండుగ అందరికీ సంతోషాన్ని ఆనందాన్ని కలిగించాలని ఆరోగ్యకరమైన వాతావరణంలో చిన్న పెద్ద తేడా లేకుండా వర్షంలో పాల్గొనడం బస్తీ వాసులకు మరుపురాని పండుగగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, బీజేపీ నాయకులు హన్మంతు ముదిరాజ్, రాజు సాగర్, ప్రకాష్ గౌడ్,వనమాల శ్రీనివాస్,భిక్షపతి,వనమాల కిరణ్ ,శ్యామ్ రాజ్, అశోక్, మహిళామణులు నాగరాణి, కరుణ,శోభారాణి,మౌనిక రెడ్డి, సౌజన్, పుష్పలత, మంగ, మాధవి, పద్మ, విజయ, భాగ్యమ్మ, వాణి, యాదమ్మ, లావణ్య,లత,దీపిక,దివ్య తదితరులు పాల్గొన్నారు.



## ఓయూలో ఔట్సోర్సింగ్ కార్మికులకు దసరా సెలవులు ప్రకటించాలి

### ఓయూ కాంట్రాక్టు,ఔట్ సోర్సంగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టీ.మహేందర్...

సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు దసరా సెలవులు వారం రోజుల పాటు ప్రకటించాలని ఓయూ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టీ.మహేందర్ కోరారు. ఈ మేరకు సోమవారం ఓయూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఓయూ చీఫ్ వార్డెన్ డాక్టర్ శ్రీనివాసరావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు హాస్టల్ అండ్ మెస్ లలో దాదాపు 382 మంది కార్మికులు ప్రధానంగా మెస్ లలో కిచెన్ లలో పనిచేస్తున్నారనీ, వీరికి పండుగల సందర్భంగా సెలువు లేకపోవటం తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంవత్సరంలో దాదాపు 300 రోజులపాటు మంటల దగ్గర వంటలు చేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. వీరికి హాస్టల్స్ సెలవులు ప్రకటించినప్పుడు మాత్రమే ఎంతో కొంత ఉపశమనం ఉంటుందనీ కానీ అలా అవకాశం ఇవ్వకుండా పని చేయిస్తున్నారని అవేధన వ్యక్తం చేశారు. యాజమాన్యం, కాంట్రాక్టర్స్ సెలకవులు ఇవ్వకుండా కనీసం మానవత్వం లేకుండా పనిచేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలని, దసరా పండుగ 2వ తేదీన ఉన్నందున వర్కర్స్ అందరికి అక్టోబర్ నేల ఒకటవ తేదీన వేతనాలు వేయించే ప్రయత్నం చేస్తే సంతోషంతో దసరా పండుగ జరుపుకుంటారని కోరామన్నారు. కార్మికులకు ఎలాంటి బోనస్ లు చెల్లించకుండా కాంట్రాక్టర్ లు వెట్టి చాకిరీ చేయిస్తున్నారనీ అని చీఫ్ వార్డెన్ శ్రీనివాస్ రావు కి తెలియజేశామన్నారు. సమస్యలు విన్న చీఫ్ వార్డెన్ డాక్టర్ శ్రీనివాస్ రావు సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి సెలవులు ప్రకటించే విధంగా ఆలోచిస్తామని, అక్టోబర్ ఒకటవ తేదీన వేతనాలు అందించే ప్రయత్నం చేస్తామనీ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పద్మ, సహాయ కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీను, , నాయకులు, శ్రీను నరేష్ మధుసూదన్, రాణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల కు స్వదేశీ జాగరణ మంచ్ సంఘటన కార్యదర్శిగా రచ్చ శ్రీనివాస్



సికింద్రాబాద్, సెప్టెంబర్ 22: రెండు తెలుగు రాష్ట్రాల స్వదేశీ జాగరణ మంచ్ కు సంఘటన కార్యదర్శిగా రచ్చ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ కార్య సమితి సమావేశాల్లో స్వదేశీ జాగరణ మంచ్ జాతీయ కన్వీనర్ సిఎ ఆర్ సుందరం, అఖిల భారత సంఘటన మంత్రి కశ్మీర్ లాల్, సహ సంఘటన మంత్రి సతీష్ కుమార్ ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర నాయకత్వం ఆయన నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ, రెండు రాష్ట్రాల్లో స్వదేశీ ఆలోచనలను బలోపేతం చేయడంలో శ్రీనివాస్ అనుభవం, నిబద్ధత మరింత బలాన్నిస్తుందని విశ్వాసం వ్యక్తం చేసింది. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ మాట్లాడుతూ... రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వదేశీ జాగరణ మంచ్ ను బలోపేతం చేయడంలో కృషి చేస్తానని, స్వదేశీ ఆర్థిక వ్యూహాలపై విస్తృత ప్రచారం, యువతలో స్వాభిమాన స్ఫూర్తి పెంపొందించడానికి మరింత విస్తృత స్థాయిలో పని చేస్తానని తెలిపారు. తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన స్వదేశీ జాగరణ మంచ్ కు ధన్యవాదాలు తెలిపారు. రచ్చ శ్రీనివాస్ విద్యార్థి దశలోనే జాతీయవాద కార్యకలాపాలతో తన ప్రయాణాన్ని ప్రారంభించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ABVP) లో వివిధ బాధ్యతలు నిర్వర్తించి, అనేక విదార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. తర్వాత స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రిగా పనిచేస్తూ, దేశీయ పరిశ్రమల ప్రోత్సాహం, స్థానిక ఉత్పత్తుల వినియోగం, ఆర్థిక స్వావలంబన పై అవగాహన కల్పించే అనేక ఉద్యమాలు, కార్యక్రమాలను, విజయవంతంగా నిర్వహించారు.

## వర్షాల కారణంగా నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి

### సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్



సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): భారీ వర్షాల వల్ల నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించి, బాధితులను ఆదుకోవాలని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సిపిఐ సికింద్రాబాద్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మారేడుపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వరుసగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో భారీగా ఆస్తి నష్టం జరిగిందని, పేదలు వర్షాల కారణంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు ముంపు ప్రాంతాలలో పర్యటించి నష్టపోయిన వారి కుటుంబాలకి 25 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, బాధిత ప్రాంతాలలో నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు ధ్వంసమై నిరాదరణకు గురైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో కి సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, గౌరీ నాగరాజ్, పాకాల యాదగిరి, సయ్యద్ గౌస్, లెనిన్ , కొండల్, యాదగిరి, రవికాంత్, శ్రీనివాస్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే నిర్వహణ భద్రత కార్యకలాపాలపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సమీక్ష

## 'ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్' భద్రత అవార్డుల ప్రధానం...

సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత పై వివరణాత్మక పై సోమవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ భద్రత సమీక్ష నిర్వహించారు. సికింద్రాబాద్ లోని రైలు నిలయంలో జరిగిన భద్రతా సమీక్ష సమావేశంలో ఆగష్టు 2025 నెలకు గాను 13 మంది ఉద్యోగులకు "ఎంప్లాయి ఆఫ్ ది మంత్" భద్రతా అవార్డులను అందజేశారు. సిబ్బంది అసురక్షిత పరిస్థితులను నివారిస్తూ తమ విధి నిర్వహణలో చురుకుదనం, అంకితభావాన్ని ప్రదర్శించినందుకు గాను ఎంప్లాయి ఆఫ్ ది మంత్ అవార్డులు ఇవ్వబడతాయి. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ తోపాటు దక్షిణ మధ్య రైల్వేకు చెందిన వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, ఆరు డివిజన్లు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీ.ఆర్.ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జోన్ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన 13 మంది ఉద్యోగులకు విధి నిర్వహణలో అప్రమత్తతను ప్రదర్శించినందుకు, అసురక్షిత పరిస్థితులను నివారించడానికి సకాలంలో చర్యలు చేపట్టినందుకు సికింద్రాబాద్ డివిజన్-03, హైదరాబాద్ డివిజన్-02, గుంటూరు డివిజన్ -1 విజయవాడ డివిజన్-02, గుంతకల్లు డివిజన్- 04, నాందేడ్ డివిజన్-01 కి

ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో రైలు కార్యకలాపాల్లో నిమగ్నమైన స్టేషన్ మాస్టర్లు, లోకో పైలట్లు, పాయింట్స్ మాన్ మరియు కీమాన్ వంటి వివిధ వర్గాలకు చెందినవారు ఉన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించారు. ఈ అవార్డులు ఇతర ఉద్యోగులను మరింత అప్రమత్తంగా ఉండటానికి, రైలు కార్యకలాపాలలో సురక్షితంగా ఉండేలా నిజాయితీగా పనిచేయడానికి ప్రేరేపిస్తాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రైల్లు సజావుగా నడపడానికి జోన్ వ్యాప్తంగా చేపట్టిన వివిధ భద్రతా డ్రైవ్‌లపై ప్రధానంగా దృష్టి సారించారు. జనరల్ మేనేజర్ మెకానికల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ మరియు సిగ్నల్ %డ% టెలికమ్యూనికేషన్స్ సహా వివిధ విభాగాలకు సంబంధించిన భద్రతా కార్యాచరణ ప్రణాళికలను పరిశీలించారు. షంటింగ్ కదలికలలో షార్ట్ కట్ పద్ధతులను నివారించాలని అధికారులను ఆదేశించారు. జోన్ వ్యాప్తంగా వివిధ సున్నిత ప్రదేశాలలో, క్రాసింగ్‌లలో నిర్వహించిన భద్రతా తనిఖీలను సమీక్షించిన సమయంలో, సున్నితమైన ప్రాంతాలలో సరైన భద్రతను కొనసాగించడానికి ఏదేని చిన్న లోపాలు తలెత్తినచో వెంటనే వాటిని సరిదిద్దాలని ఆదేశించారు. లోడింగ్‌పై దృష్టి సారించి క్రమం తప్పకుండా భద్రతా డ్రైవ్‌లు నిర్వహించాలని, వ్యాగన్‌లలోకి సరుకును లోడ్ చేసేటప్పుడు సరైన భద్రతను నిర్ధారించాలని, వినియోగదారులకు వస్తువులను సురక్షితంగా, సకాలంలో చెరవేయడానికి ముందు అన్నిఅంశాలలో వ్యాగన్ ఫిట్‌నెస్‌ను పరిశీలించాలని సూచించారు. జోన్ అంతటా చేపట్టిన స్టేషన్ పునరాభివృద్ధి పనుల పురోగతిపై జనరల్ మేనేజర్ వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. పనులు చేసేప్పుడు కార్మికుల భద్రతను నిర్ధారించడానికి పని ప్రదేశంలో అన్ని భద్రతా పరికరాలు అందుబాటులో ఉంచాలని, ప్రయాణీకుల ఇబ్బంది లేని కదలిక కోసం పని ప్రదేశంలో రద్దీని నివారించడానికి భవన నిర్మాణ వ్యర్థాల వంటి అడ్డంకులను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. పనివేళల గురించి చర్చిస్తూ, విధుల్లో ఉన్న సిబ్బందికి సరైన సమయం, వ్యవధిలో సరైన విశ్రాంతి అందించడంపై దృష్టి సారించి ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. క్రూ విశ్రాంతి గదులలో సరైన శుభ్రత, పరిశుభ్రమైన ఆహారం, సరైన బెడ్ రోల్స్ మరియు తాగునీటి సౌకర్యం వంటి సరైన ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలని ఆయన సూచించారు. ప్రధాన స్టేషన్లలో బ్యాటరీ కార్ల నిర్వహణ విధివిధానాలపై చర్చించారు. ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడానికి బ్యాటరీ కార్ డ్రైవర్లు భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన ఆదేశించారు.





## దసరా నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి: జంపన ప్రతాప్

కంటోన్మెంట్ : సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): దసరా శరన్నవరాత్రులు ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. శరన్నవరాత్రి మహోత్సవం పురస్కరించుకుని న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లోని శ్రీ దేవి నల్లపోచమ్మ. కడక్ పుర లోని సిద్ధిదాత్రి ఆలయంలో ఈ రోజు జంపన ప్రతాప్ తమ కుటుంభసభ్యులతో పూజలు చేసారు. అనంతరం ఆలయాల అర్చకులు తీర్థప్రసాదం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలనీ జంపన సూచించారు. ఈ కార్యక్రమం లో అర్చకులు శ్రీనివాస్ శశి.బిట్టు. శ్రీను. శ్రావణి కుమార్. ఉన్ని కృష్ణన్. ప్రేమ్ కుమార్., శ్రీకాంత్., తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ త్రిశక్తి పీఠంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 22 : నగరంలోని గోపాల స్వామి గుడి ప్రాంతం లో ఉన్న శ్రీ త్రిశక్తి పీఠంలో సోమవారం అమ్మవారు బాలా త్రిపుర సుందరిగా అలంకరణ అలాగే ఉదయం గణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహ పూజ సర్వతోభద్ర మండల పూజ కలశస్థాపన శ్రీ చక్ర పంచామృత అభిషేకము చతుష్షష్టి, మహా మంగళహారతి మరియు శ్రీ మహాగణపతి హెూమం మహా వైభవంగా నిర్వహించామని దేవస్థాన అర్చకులు ఉష అనిల్ కుమార్ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రధానం

### వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొండ యాకన్నగౌడ్



తొర్రూరు, సెప్టెంబర్ 22 వాయిస్ టుడే : తొర్రూర్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా ఎంగిలిపూల అమావాస్య బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఉత్తమ బతుకమ్మ బహుమతులు గెలుచుకున్న మహిళలకు మొగుళ్ల వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆయన కుమారులు మొగుళ్ళ అఖిల్, ఆకాష్ దాతలు అందిస్తున్న సహకారంతో చిత్తలూరి పద్మ చేతుల మీదుగా, సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్ ఆధ్వర్యంలో శీలం భవాని, కళ్ళపెల్లి రమ, గాదగాని సమ్మక్క అనే ముగ్గురు మహిళలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కొండ యాకన్న గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వెంకటాపురం గ్రామంలో సేవా ట్రస్ట్ ద్వారా బతుకమ్మ పోటీలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు, యువతులు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడుతూ పాడుతూ బతుకమ్మల చుట్టూ చిన్న పెద్ద తేడా లేకుండా నృత్యం చేస్తూ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. సేవా ట్రస్టుకు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు ఎల్లప్పుడు కొనసాగాలని కోరుకుంటూ గ్రామ ప్రజల తరఫున ట్రస్ట్ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వెంకటాపురం గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి నూతన వస్త్రాలు బహుకరణ

### మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్



కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే):కొత్తపల్లి మండలంలోని బావుపేట గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు మరియు గ్రామ పంచాయతీ సిబ్బందికి బతుకమ్మ మరియు దసరా పండుగ సందర్భంగా మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ నూతన వస్త్రములను (కొత్తబట్టలు) అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డవేణి మధు , జెడ్పీకో ఆప్షన్ సభ్యులు ఎండి.షాబీర్ పాషా, ఎంపీటీసీ సభ్యులు దావ కమలమనోహర్,పెరుక లక్ష్మణరావు, దూలం మధు,సోమినేని కనకయ్య, పెరుక జనార్ధన్, దుర్గం శ్రీహరి, భూస పరశురాములు, గాలిపెల్లి రవీందర్, బొచ్చు కరుణాకర్,కటకం నర్సింగరావు పెద్ది వెంకన్న, పాల్గొన్నారు.

## కెసిఆర్ కృషితోనే చెరువులకు జలకళ

తొర్రూరు, సెప్టెంబర్ 22 వాయిస్ టుడే : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ దూరదృష్టితో కాలువలను పునరుద్ధరించడంతో చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కర్నే సోమయ్య పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో తొర్రూరు పెద్ద చెరువు మత్తడి పోయడంతో రైతులు ఆనందోత్సవాలతో మత్తడి వద్ద గంగమ్మ తల్లికి పసుపు,కుంకుమ, పువ్వులు,చీర,చాట లను సమర్పించి పూజలు చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా వర్షాలకు సంబంధం లేకుండా చెరువులు నిండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు వర్షాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులు ఎరువులు,యూరియా లాంటి సదుపాయాలు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షంతో చెరువులన్నీ ఉప్పొంగే పరిస్థితి రావడంతో రైతాంగం హర్షణ వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్, బిఆర్ఎస్ నాయకులు కుర్ర శ్రీనివాస్,ధరావత్ జైసింగ్ నాయక్, కర్నే నాగరాజు,ప్రదీప్ రెడ్డి, రాయిశెట్టి వెంకన్న,పేర్ల జంపన్న, మంగళపల్లి అశయ్య,రాయిశెట్టి ఉపేందర్, కొలుపుల ఉప్పలయ్య, ఇండ్ల సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.





## ఉచిత నేత్ర శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్న ముద్దం నరసింహ యాదవ్

కంటోన్మెంట్: సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): పేద ప్రజల కోసం ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ హస్మత్ పేట ప్రభుత్వ పాఠశాలలో పుష్పగిరి ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ సహకారంతో మహేందర్ యాదవ్ బృందం ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై ఉచిత నేత్ర శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ పుష్ప గిరి ఆస్పత్రి వారు రెండు మొబైల్ వ్యాన్స్ తో పాటు నైపుణ్యం కలిగిన డాక్టర్లతో మన డివిజన్ లో ఏర్పాటు చేసినందుకు పుష్పగిరి ఫౌండేషన్ వారికి మరియు ఆసుపత్రి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సదవకాశాన్ని డివిజన్ లోని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలను ఈనెల 26వ తేదీన ఎంఎంఆర్ గార్డెన్స్ లో మధ్యాహ్నం 3 గంటల నుండి పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు బిపి షుగర్ లాంటి పరీక్షలు కూడా నిర్వహించారు ఈ శిబిరానికి చుట్టుపక్కల కాలనీవాసులతో పాటు బస్తీ వాసులు భారీ సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్రీ జంగయ్య, బుర్రి యాదగిరి,హరినాథ్, మట్టి శీను, పోచయ్య పాల్గొన్నారు.




## కాలనీవాసుల సమస్యల వినతి పత్రాన్ని స్వీకరించిన భానుక నర్మద

కంటోన్మెంట్: సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ నియోజకవర్గ కారా?నాలోని సూర్య హౌసింగ్ సొసైటీ కాలనీవాసుల ఆహ్వానం మేరకు హాజరైన కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుకా నర్మద మల్లికార్జున్ కు కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను ఆమెకు వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ పనులు మరియు రోడ్డు నిర్మాణ పనులను బోర్డు సమావేశంలో మంజూరు చేయించి తొందరలోనే పనులను ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఆమె అన్నారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను విడుతల వారిగా పూర్తి చేస్తామని కాలనీవాసులకు తెలిపారు. మరింత నిధుల కేటాయింపుకు స్థానిక పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ సహకారం తీసుకొని మరింత అభివృద్ధికి తోడ్పడుతామని కాలనీవాసులకు ఆమె హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఉపేందర్, కార్యదర్శి విజయ్ కుమార్, సోమయాజులు, హేమంత్ రావు, రిషికేష్, గౌతమ్ జైన్ మునిందర్, విశ్వేశ్వర్ రెడ్డి సందీప్ అగర్వాల్, అజయ్ జెన్, మరియు బిజెపి నాయకులు వి రవీందర్ రెడ్డి, బాణాల శ్రీనివాస్ రెడ్డి ఆరవ వార్డు అధ్యక్షుడు ప్రతీక్ జైన్ తదితరులు పాల్గొన్నారు



## లబ్ధిదారులకు ఈనెల 27న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్: సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని రసూల్ పుర నారాయణ జోపిడీలో 288, సిల్వర్ కాంపౌండ్ లో 40, మొత్తం 328 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి అయిన నేపథ్యంలో ఈనెల 27న లబ్ధిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తున్న సందర్భంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులలో ఎటువంటి వివక్షత లేకుండా వయస్సు, మరియు ఆరోగ్య కారణాలను దృష్టిలో మరియు పెట్టుకుని ఇండ్ల కేటాయింపును ఫ్లోర్ల వారీగా పారదర్శకంగా కేటాయించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులన్నీ త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు, మరియు అధికారులకు ఆదేశించారు. ఇండ్లు పంపిణీ కార్యక్రమానికి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ నగర మేయర్ ఎంపీలు, ఎమ్మెల్సీలు ఈ పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్, డిఈ సంధ్య, ఏఈ మహేష్, విద్యుత్ శాఖ అధికారి ఏడి నాగరాజు, సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్, కంటోన్మెంట్ బోర్డ్ అధికారి శశాంక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు శా%శీ%సన్ రాజు, నరేష్, నయీమ్, మల్లేష్, గౌస్, గఫార్ తదితరులు పాల్గొన్నారు



## అమ్మవారి దీక్ష స్వీకరించిన కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్, సెప్టెంబర్ 22(వాయిస్ టుడే):శ్రీ దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహాశక్తి దేవాలయంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అమ్మవారి దీక్ష స్వీకరించారు. ప్రతి సంవత్సరం దేవి నవరాత్రోత్సవాల్లో బండి సంజయ్ కుమార్ అమ్మవారి దీక్ష తీసుకుని నవరాత్రులు దుర్గా మాత సేవలో పాల్గొంటున్నారు.మంత్రి దీక్ష సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు మహా శక్తి ఆలయంలో దీక్షలు స్వీకరించారు.



## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన పీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్

కరీంనగర్,సెప్టెంబర్ 22(వాయిస్ టుడే): పలు ఆరోగ్య సమస్యల విషయమై చికిత్స చేయించుకుని ఆర్థిక సహాయార్థం సీఎం సహాయ నిధిని కొరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆశ్రయించగా వారికి చెక్కులు మంజూరుకాగా,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ నేరుగా లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యనారాయణ వెంకటరమణ,బోనాల శ్రీనివాస్ ఇమ్రాన్ పాల్గోన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సంఘవికాసంతోనే దేశాభివృద్ధి

**విశ్వ శాంతికి భారతీయ విలువలే ఆధారం**

**ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ రమణాచారి.**

కరీంనగర్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే):సంఘవికాసంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి అన్నారు. కరీంనగర్లోని స్థానిక శిశు మందిర్ లో వారం రోజులపాటు జరుగుతున్న శిక్షావర్గ ప్రారంభ ఉపన్యాస కార్యక్రమంలో డాక్టర్ రమణాచారి మాట్లాడారు.దేశాన్ని మాతృభూమిగా ప్రేమించే స్వయంసేవకులలో అనుశాసనం,దేశభక్తి,సేవాభావం వంటి గుణాల నిర్మాణం ఆర్ఎస్ఎస్ శాఖలో నిర్మాణం జరుగుతుందనివివరించారు. 1925 నుండి సంఘ శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణము జరుగుతుందని ఆయన తెలిపారు. శరీరంలోని ప్రతి కణం శరీర ధారుఢ్యానికి ఏ విధంగా పనిచేస్తాయో,దేశంలోని సామాన్య వ్యక్తులు కూడా దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. భారతదేశ పరమ వైభవం ద్వారానే విశ్వ కళ్యాణం,విశ్వశాంతి సాధ్యపడుతుందని చెప్పారు.శిక్షణకు వచ్చిన స్వయంసేవకులు గ్రామీణ క్షేత్రాలలో సంఘ శాఖల నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ సత్యనారాయణ, మల్లోజుల కిషన్ రావు,శిక్షణకు వచ్చిన స్వయం సేవకులు పాల్గొన్నారు.



## కల్వర్టు పనులను పరిశీలించిన మాజీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్, సెప్టెంబర్ 22(వాయిస్ టుడే): పట్టణంలోని కాశ్మీర్ గడ్డ 53వ డివిజన్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిన పాత డ్రైన్ లను మాజీ మేయర్,బీజేపీ నాయకులు సునీల్ రావు పరిశీలించి వాటివల్ల ప్రమాదమని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బంది వెంటనే పనులు ప్రారంభించారు.పనులు జరుగుతున్న ప్రాంతాన్ని మాజీ కార్పొరేటర్ చంద్రమౌళితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కల్వర్టు దెబ్బతిన్న విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి కల్వర్టు మరమ్మత్తులకు ఆదేశించారని,పనులు ప్రారంభించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తొలిగాయని ప్రజల పక్షాన మున్సిపల్ కమిషనర్, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# డబల్ బెడ్ రూమ్ల సాధనకు దశలవారీ పోరాటం

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజయ్య**



తొర్రూరు, సెప్టెంబర్ 22 వాయిస్ టుడే : డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కొరకు దేశ ల వారీగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజయ్య అన్నారు. నాలుగవ రోజు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర లబ్ధిదారులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన లబ్ధిదారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న మాట్లాడుతూ, గత మూడు నెలలుగా డబుల్ బెడ్ రూమ్ లో ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు పంచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అనేక దఫాల ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం నుండి గాని, అధికారుల నుండి గాని ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 45 రోజులు సమయం ఇచ్చిన అధికారులు ఎక్కడ జాడ కనపడడం లేదని, ఎప్పటి వరకు రాజకీయ నాయకులే అబద్ధాలు ఆడతారు అనుకుంటే, అధికారులు కూడా అబద్ధాలు చెప్పేవారు అయ్యారని వారు సందర్భంగా గుర్తుకు చేశారు. తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కడితే గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు పంచలేదు. ఇప్పుడు ఎన్నికైన ప్రభుత్వం సుమారు రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా ఈ డబల్ బెడ్ రూమ్ లను పంచడం లేదని వారు అసహనం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి కఠిన ఇండ్లు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వెంటనే అర్హులైనటువంటి లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ, లబ్ధిదారులందరినీ కలుపుకొని దశలవారీగా పోరాటాన్ని ఉధృతం చేయాలని వారు అన్నారు. ఈనెల 23న పట్టణ కేంద్రంలో లబ్ధిదారులందరితో కలిసి ర్యాలీ నిర్వహించాలని, 27వ తేదీన ఆర్డీవో ఆఫీస్ ముందు నిర్వహించే మహాధర్నా కు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరి కలుపుకొని మహాధర్నా నిర్వహిస్తామని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, మండల కమిటీ సభ్యులు జముల శ్రీను, డొనక దర్గయ్య ,ఎండి నజీర్, తిమ్మిడి రవి, గడ్డల మల్లయ్య, సాయిలు, ధర్మయ్య, ఎండి షమీనా, శోభ, వరలక్ష్మి ,శ్రీలత , రెడ్డెబోయిన అరుణ, రేణుక , నాగమణి ,అమీనా, సౌజన్య, యాకమ్మ ,కమలమ్మ, స్వరూప భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



## మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

**మున్నూరు కాపుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి గంగుల కమలకర్**

కరీంనగర్, సెప్టెంబర్ 22(వాయిస్ టుడే):తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి గ్రామ స్థాయి నుండి మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిపించేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు.కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో మున్నూరు కాపు సంఘ%శీ% తెలంగాణ రాష్ట సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గంగుల కమలాకర్ సభ్యత్వం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు గంగుల కమలకర్ మాట్లాడుతూ తెలంగాణలో మున్నూరు కాపు లు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా సదస్సులు సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపులను చైతన్య పరచాలని అన్నారు.మారుమూల గ్రామాల్లో కూడా మున్నూరు కాపు సంఘాలను ఏర్పాటు చేసి మున్నూరు కాపు కులాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుక వెళ్లే దిశగా ముందుకు సాగ లన్నారు.మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ మున్నూరు కాపుల అందరిని సంఘటిత పరిచే ఒక తాటిపైకి తీసుకువెళ్లేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మున్నూరు కాపు లందరు సభ్యత్వ నమోదును వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు,ఆర్గనైజింగ్ కార్యదర్శి బొల్లం లింగమూర్తి,రాష్ట్ర కార్యదర్శి మరియు కరీంనగర్ అసెంబ్లీ మెంబర్షిప్ ఇంచార్జి పూదరి తిరుపతి,సంయుక్త కార్యదర్శి వాసాల హరీష్,రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్,మీడిదొడ్డి నవీన్,కుల బాంధవులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాసభలో పాల్గొన్న కరీంనగర్ జిల్లా ప్రతినిధులు



కరీంనగర్, సెప్టెంబర్ 22(వాయిస్ టుడే):భారత కమ్యూనిస్టు పార్టీ.సిపిఐ జాతీయ 25వ మహాసభలు 21 నుండి 25 వరకు పంజాబ్ రాష్ట్రం చండీఘర్ లోని కిసాన్ భవన్ లో ( సురవరం సుధాకర్ రెడ్డి నగర్)లో జరుగుతున్నాయని ఆ మహాసభలకు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా నుండి సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,అందె స్వామి,రాష్ట్ర కేంద్రం నుండి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హాజరైనట్టు పంజాల శ్రీనివాస్ తెలిపారు.మహాసభల ప్రారంభం రోజు భారీ బహిరంగ సభ జరిగిందని, మహాసభ ప్రారంభ సూచికగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సర్దార్ భగత్ సింగ్ మేనల్లుడు జగన్ మోహన్ సింగ్ ఆవిష్కరించారు.పార్టీ పతాకంను సీపీఐ పంజాబ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి భూపిందర్ సాంబేర్ ఎగురవేశారు. అనంతరం ప్రతినిధుల మహాసభ ప్రారంభమయిందని మరో మూడు రోజులపాటు ప్రతినిధుల సభ జరుగుతుందని అందులో దేశవ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలపై కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడతారని,పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మిక,కర్షక,ప్రజా సమస్యలపై నిర్వహించిన ఉద్యమాలపై,వాటి ఫలితాలపై చర్చలు జరుగుతాయని శ్రీనివాస్ తెలిపారు.పార్టీలో అత్యున్నతమైన జాతీయ మహాసభలో ప్రతినిధిగా మొట్టమొదటి సారి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తునాన్నని, మహాసభల స్పూర్తితో జిల్లాలో పార్టీని,ప్రజాసంఘాలను బలోపేతం చేయడం కోసం పనిచేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

## రావణ దహన కార్యక్రమ నిర్వహణకు భూమి పూజ చేసిన మాజీ మంత్రి గంగుల



కరీంనగర్, సెప్టెంబర్ 22(వాయిస్ టుడే):కరీంనగర్ పట్టణంలోని మార్క్ ఫెడ్ మైదానంలో దసరా రోజు నిర్వహించే రావణ దహన కార్యక్రమం కోసం భూమి పూజచేసి పనులు ప్రారంభించిన మాజీ మంత్రి గంగుల కమలాకర్,ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే దసరా ఉత్సవాల్లో భాగంగా రావణ దహన కార్యక్రమం నిర్వహణకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని కావున ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, దిండిగాల మహేష్, నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి ఆదివాసీ శిక్షణ శిబిరాలు




కరీంనగర్,సెప్టెంబర్ 22( వాయిస్ టుడే)బీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆదివాసీ శిక్షణ శిబిరాలకు ఆదివాసీ నాయకులు,పార్టీ కార్యకర్తలు హాజరు కావలని పీసీసీ ఎస్టీ సెల్ సమన్వయకర్త కోట్య నాయక్ ఎస్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పిసిసి ఎస్.టి.సెల్ సమన్వయకర్త కోట్యా నాయక్,జిల్లా కాంగ్రెస్ ఎస్.టి.సెల్ అధ్యక్షులు బానోతు శ్రావన్ నాయక్ పలువురు ఆదివాసీ నేతలతో కలిసి పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కోట్యా నాయక్ మాట్లాడుతూ ఈనెల 25,26,27 మూడు రోజులపాటు రాష్ట్ర ఆదివాసి సెల్ కార్పొరేషన్ చైర్మన్ డా.బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఆదివాసీ శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రారంభ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు జిల్లా స్థాయి ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపినారు.అలాగే ముగింపు శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరై శ్రమదానం కార్యక్రమాలతో పాటు శిక్షణ శిబిరంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారు. రెండవ రోజు లేదా చివరి రోజున ప్రముఖ విద్యావేత్తలు ప్రొఫెసర్లు సైతం ఈ శిక్షణ శిబిరాలలో పాల్గొని ఆదివాసీల చరిత్ర వారి జీవన విధానం వారు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం తదితర అంశాలపై ప్రసంగిస్తారని అన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమాలలో ఆదివాసుల హక్కులు సమస్యలు వారి అభివృద్ధి నాయకత్వ లక్షణాల పెంపుపై సంక్షేమ కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలకు నేటి నుండి ఆహ్వాన పత్రికలు అందజేయడం జరుగుతుందని ఈ శిక్షణ శిబిరాలలో పాల్గొనే పురుషులు మరియు మహిళ కార్యకర్తలకు భోజనాలతో పాటు అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఆదివాసి బిడ్డలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శిక్షణ శిబిరాలలో తప్పక పాల్గొనాలని పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నగర కాంగ్రెస్ ఎస్.టి అధ్యక్షులు కుర్ర పోచయ్య, లావుడియా రంగా నాయక్, సుధాకర్ నాయాక్, మోతిలాల్ నాయక్,వినోద్ నాయాక్, బాలు నాయక్,సాయి నాయక్ పాల్గొన్నారు

# జీఎస్టీ పన్ను తగ్గింపు నిర్ణయంతో పేద మధ్యతరగతి జీవితాల్లో మార్పు

**దేశంలోకి చాలా విదేశీ వస్తువులు వచ్చాయి.**
**విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాలి.**

**ప్రజలు మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలి.**

**మోడీ ప్రభుత్వం ఆత్మనిర్బర్ భారత్ దిశలో ప్రయాణిస్తుంది**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్, సెప్టెంబర్ 22(వాయిస్ టుడే):మోడీ ప్రభుత్వం నేటి నుంచి అమల్లోకి తీసుకువచ్చిన జీఎస్టీ పన్నుల భారం తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని,వారి జీవితాల్లో మార్పు రానుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.జివిస్టి పన్నుల తగ్గింపు నేటి నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ హుజరాబాద్ పట్టణ శాఖ హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక బజాజ్ షోరూం సందర్శన కార్యక్రమం చేపట్టింది.ఈ ప్రోగ్రాంకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అన్నారు.జీఎస్టీ విషయంలో ఐదు పన్ను స్లాబులను రద్దుచేసి ఒక సరళమైన మూడు అంచల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ముఖ్యంగా నిత్యవసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం,విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం తో జీఎస్టీలో మార్పులు చేపట్టారని వివరించారు. జివిస్టి సంస్కరణల కారణంగా నవరాత్రుల వేల నేటి నుంచి దేశంలో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు, సంతోషాలు రానున్నాయన్నారు. ప్రజలకు అనునిత్యం అవసరమయ్యే 99 శాతం వస్తువులు ఐదు శాతం స్లాబ్ లోకి మార్చడం జరిగిందని,దీంతో ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలగనుందన్నారు. దేశంలోకి చాలా విదేశీ వస్తువులు వచ్చాయని,విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాలన్నారు.ప్రజలు మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలని, దేశంలో తయారయ్యే వస్తువులను కొనాలని,స్వదేశీ వస్తువుల ను ప్రోత్సహించాలని , అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.మోడీ ప్రభుత్వం ఆత్మనిర్బర్ భారత్ దిశలో ప్రయాణిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, ఈదులకంటి రవీందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు,మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకటరెడ్డి,తిప్పబత్తిని రాజు, యాంసాని శశిధర్,సబ్బని రమేష్, కొడిమ్యాల పవన్, మోతె తిరుపతి, కొండల్ రెడ్డి,నీలం రవీందర్,తాళ్లపెల్లి దేవేంద్ర, ఆవుల సదయ్య పున్నం, తాళ్లపల్లి హరీష్,గుర్రం సంతోష్, చల్లూరి శ్రీధర్,యాట రాజేష్ ఖన్నా, రావుల పున్నమి చందర్, మర్రి రవీందర్ తాళ్లపల్లి దేవేంద్ర నరేడ్ల చైతన్య రెడ్డి పాల్గొన్నారు.



## నూతన బోరు మంజూరు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 22: బోయినపల్లి మండలం స్తంభం పల్లి లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే నిధులతో మంజూరు చేయించిన బోరును స్తంభంపల్లి గ్రామ పోచమ్మ ఆలయం స్థానిక నాయకులు బోర్లు వేయించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి స్తంభం పల్లి మాజీ ఎంపిటిసి అక్కరపల్లి ఉపేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రగిరి వెంకటేష్ పోచమ్మ ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ అల్లూరి నరసింహారెడ్డి మల్కాపురం తాజా మాజీ సర్పంచ్ కోరపు నరేష్ గారు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుపుల మహేష్ గౌడ్ మాజీ వార్డు సభ్యులు చింతలకోట శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కస్తూరి బాపురెడ్డి బోయినపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు అశోక్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కందాడి కిరణ్ రెడ్డి గంగాధర వెంకటరమణ అక్కెనపల్లి అశోక్ అక్కనపల్లి బానయ్య లక్ష్మీరాజం అక్కెనపల్లి లింగయ్య మల్కాపూర్ మాజీ సర్పంచ్ కోరేపు నరేష్ స్తంభంపల్లిపె గ్రామస్తులు పాల్గొన్నారు.బోరు బావిని మంజూరు చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం స్తంభంపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## ఊరు ఊరికో జమ్మి చెట్టు.. గుడి గుడికో జమ్మి చెట్టు..

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వెంకట్రావ్ పల్లి గ్రామంలోనీ బతుకమ్మ తెప్ప ఆవరణలో గ్రామస్థులతో కలిసి జమ్మి మొక్క నాటిన మాజీ సర్పంచ్ నందయ్య మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా వెంకట్రావ్ పల్లి గ్రామంలోనీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ఆలయలో పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో బతుకమ్మ తెప్ప వద్ద జమ్మి మొక్క నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామ ముద్దు బిడ్డ సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్ర మంత మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని వారు ఇప్పటికే కోట్ల మొక్కలు నాటి భావితరాలకు బాసటగా నిలుస్తున్నారు అందులో భాగంగా దసరా దసరాకి జమ్మి మొక్క నాటాలని మన సంప్రదాయాన్ని కాపాడాలని ఊరు ఊరున గుడి గుడికి జమ్మి మొక్క నాటాలని తెలిపారు అందులో ఈ రోజు మా గ్రామంలో బతుకమ్మ తెప్ప వద్ద నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సాండేసారం రాజారాం ఉపాధ్యక్షులు నల్లాల కమలాకర్ నర్సింగాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ నల్లాల బాలరాజ్. మోకిడే హరీష్.కో ఆప్షన్ సభ్యుడు సా వాన పెల్లి నారాయణ చెంచు ఎల్లారెడ్డి తీర్థాల సదయ్య పెంతల శివ కొండ విక్కీ గౌడ్ జాల శివ నల్లాల సత్తయ్య గ్రామంలోని మహిళలు పెద్దలు పూజారి యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. మరియు హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం...



రాయికల్( వాయిస్ టుడే) రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో భారతీయ కిషన్ సంఘ్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా కిషన్ సంఘ్ నాయకులు మేక్కొండ రాంరెడ్డి మాట్లాడుతూ.. సామాన్యులకు లాభం చేకురెలా గుడ్స్ మరియు సర్వీస్ టాక్స్ ను తగ్గించి అందరికి నిత్యావసర సరుకులు వినియోగం లోకి తెచ్చి పేదలకు లాభం చేకురెల ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయం ఎందరో పేదల జీవితాలలో వెలుగులు నింపు తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో భారతీయ ,బీజేపీ నాయకులు నల్లాల శేఖర్, పేకుడ మహేష్,నరేష్, ఆకుల లక్ష్మి నారాయణ, ఎలిపేద్ది నానీ, తిరుపతి రెడ్డి, లక్కం రాజు,అంజిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అధ్యక్షులుగా ప్రసన్నకుమార్



రాయికల్( వాయిస్ టుడే) రాయికల్ పట్టణానికి చెందిన కురిసెంగ ప్రసన్ కుమార్ ను ఆదివాసి తోటి సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ అత్రం కమల్ మనోహర్ ప్రకటించారు. గత అనేక సంవత్సరాలుగా ప్రసన్నకుమార్ తోటి కుల హక్కుల కోసం చేస్తున్న ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన ను అధ్యక్షుడిగా ప్రకటించినమని తెలిపారు. సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. ఆదివాసులలోనే మొదటి తరంగా ఉన్న పి టి జి ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని జగిత్యాల జిల్లాకు ఐటిడిఏ అనుసంధానం చేయాలని, ఫేక్ కుల సర్టిఫికెట్లు పొందుతున్న వారిపై, మౌలిక వసతులతో పాటు గృహ ఆదాయ సౌకర్యాలు కల్పన కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లాలో దేవి శరన్నవరాత్రులు ప్రారంభం

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 22) వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం లాగానే ఘనంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల ఉత్సవాలకు ఆలయ అధికారులు, అర్చకులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. మహిళలు ఉదయమే తల స్నానాలు చేసి, ఇళ్లలో దుర్గామాతను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు అందరిపై కరుణ చూపి, ప్రజలందరినీ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. భక్తులు దుర్గాదేవి మాల స్వీకరించారు. మాల ధరించిన తర్వాత పాటించాల్సిన నియమాలు గురించి పురోహితులు తెలిపారు.

## రుద్రంగి ఆలయంలో దొంగల బీభత్సం



రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 22) వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం కేంద్రంలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దొంగలు చొరబడి హుండీ తో పాటు, ఇతర సామాగ్రిని దొంగలించారు. అడవి ప్రాంతంలో ఉన్న ఆలయ తాళాలను పగలగొట్టి హుండీని ధ్వంసం చేసి, అందులోని నగదును, వస్తువులను అపహరించారు. ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు రుద్రంగి ఎస్సై బి. శ్రీనివాస్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పోలీసు దర్యాప్తు ముమ్మరం చేశారు.



## మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన యూత్ సభ్యులు

జమ్మికుంట సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్రబెల్లి సంపత్ రావు ని సోమవారం రోజు జమ్మికుంట మండలంలోని యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ నాయకుడు లకిడే రాజు మాట్లాడుతూ జమ్మికుంట ప్రాంతానికి చెందిన సంపత్ రావు ని మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల కోసం ముఖ్యంగా యువతకు అన్ని విధాలుగా అండగా ఉండే సంపత్ రావు ని జిల్లా అధ్యక్షుడిగా నియమించడం వలన జిల్లాలో కబడ్డీకి పూర్వ వైభవం తీసుకువస్తాడని తెలిపారు. అతని నాయకత్వంలో యువకులు ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తయారవుతారని రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు గడ్డం శ్రివర్ష,రేవెల్లి బాలు, హరికృష్ణ, విష్ణు,శ్రీనివాస్,గణేష్ మరియు బిజెపి నాయకులు జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటుకాల స్వరూప, తూడి రవిచందర్ రెడ్డి, మోడెమ్ రాజు, గర్రెపెల్లి నిరుపమ, బుర్గుపల్లి రాము, రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.



## ఆపద్బాంధవుడు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**- అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు భరోసా**

హుజురాబాద్ సెప్టెంబర్ 22 ( వాయిస్ టుడే): చాలా రోజుల నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాట్ల రాజుకి మెరుగైన చికిత్స కోసం స్వయంగా హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తీస్కొని వెళ్లారు హుజురాబాద్ ఎం ఎల్ ఏ పాడి కౌశిక్ రెడ్డి. నేటి రోజుల్లో ఇంట్లో సమస్య వచ్చినా పట్టించుకోని వారు ఉంటారు, కానీ ఒక కార్యకర్తకు ఆపద వచ్చినప్పుడు "నేనున్నానంటూ" ధైర్యం నింపి స్వయంగా నిమ్స్ హాస్పటల్ కి తీస్కొనివెళ్లారు. కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మాట్ల రాజు, రెండు కిడ్నీలు పనిచేయక డయాలసిస్ మీద జీవనం కొనసాగిస్తున్నాడు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో సమాచారం అందుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే స్పందించి కుటుంబ సభ్యులుతో పాటు డాక్టర్లను కలిసి రాజు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం నిమ్స్ వైద్యులను సంప్రదించి, అవసరమైతే కిడ్నీ మార్పిడి చేయాలని కోరారు. వైద్య ఖర్చులకు తన వంతు సహాయం అందిస్తానని, ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని భరోసా ఇచ్చారు.ద



## వైభవంగా ప్రారంభమైన దుర్గాదేవి శరన్నవరాత్రులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 22 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రం లో దుర్గామాత ప్రతిష్ట కార్యక్రమాన్ని యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డప్పు చప్పుళ్ల మధ్య,మహిళల కోలాటాలతో దుర్గా మాతకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం సుందరంగా అలంకరించిన మండపంపై దుర్గామాత ను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా అర్చకులు మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా యువకులు భవాని మాల ధరించారు.ఈ కార్యక్రమంలో యువ మూత్ర యూత్ సభ్యులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 22 : గంగాధర మండలం మధురానగర్ కు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త, మాజీ వార్డ్ సభ్యులు వేణు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో సోమవారం బోయినపల్లి లో చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ వేణు ను పరామర్శించారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్ నిమ్మ శ్రీనివాస్ రెడ్డి భీమనాతుని రమేష్ అక్కన పల్లి కరుణాకర్, బొజ్జ ప్రభాకర్ , కన్నం సాగర్, బత్తిని కమల్ గౌడ్, పెగ్గర్ల శేఖర్ పొత్తూరి రాజేంద్రప్రసాద్, దూస మాదు కార్యకర్తలు ఉన్నారు.



## రాజన్న గుడిలో ప్రభుత్వ విప్ ఆది ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 22)వాయిస్ టుడే: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వారి కుమారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. పరివార దేవతలను దర్శించుకున్న ఆయన అందర్నీ చల్లగా చూడాలని, స్వామివారిని వేడుకున్నారు. దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని కూడా దర్శించుకున్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 22)వాయిస్ టుడే : రాజన్న సిరిసిల్ల జిల్లా లోని చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామశాఖ అధ్యక్షులు దారం రాజు. ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. బిఆర్ఎస్.నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టుల ద్వారా లంబాడిల గోంతును నోక్కలేరు,

**ఖబర్దార్ బంజారా వ్యతిరేకుల్లారా**

**ననావత్ మోహన్ నాయక్ భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు**




వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 23 హుస్నాబాద్ నియోజకవర్గం: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ అక్కన్నపేట పేట మండలంలోని బంజారా నాయకులు మాట్లాడుతూ.. మాబంజారా ఓట్లతో గెలిచి మా అస్థిత్వాని మా ఆత్మ అభిమానాన్ని దెబ్బ తీసే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కీ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు పుట్టగతులు ఉండవు మా తడాఖా ఎంటో చూపిస్తాం.. నునావత్ మోహన్ నాయక్ కృష్ణ నాయక్ రైనా నాయక్... మాట్లాడుతూ ఈరోజు అర్ధరాత్రి ఇంటికి వచ్చి అక్కన్నపేట పోలీస్ స్టేషన్ కీ తరలించారు/రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి ముట్టడి పిలుపు లో భాగంగా నిరసన ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి ముందు జరిగే ధర్నా కి పాల్గొనకుండా అక్కన్నపేట పోలీస్ స్టేషన్ లో ముందస్తు అరెస్ట్ చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం/%టూ% జాబితా నుండి లంబాడిలను తొలగించాలనే కుట్రలను, కుతంత్రాలను మరియు అసత్య ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ %మీూా% తెల్లంలి వెంకట్రావు, సోయం బాపు రావు లను పార్టీ నుండి సస్పెండ్ చేయాలనీ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి ముందు నిర్వహిస్తున్న ధర్నా కి వెళ్లానివ్వకుండా అక్కన్నపేట పోలీస్ స్టేషన్ లోలి ముందస్తు అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వనికి సిగ్గు చేటు,ఇప్పటికైనా లండిలను %టూ% జాబితా నుండి తొలగించే కుట్రలని వెంటనే అరికట్టక పోతే గిరిజన విద్యార్థి సంఘం ఊరుకోబోధని హెచ్చరిస్తునాము లంబాడీల ఐక్యత వర్ధిల్లాలి లంబాడీలపై జరుగుతున్న కుట్రలు వెంటనే మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము...



## శంకర్‌పల్లి యువతి బారాది లావణ్యకు బి.ఈ.ఎస్.టి ఇన్నోవేషన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్

చేవెళ్ల..సెప్టెంబర్ 22(వాయిస్ టుడే)ఆంధ్రప్రదేశ్ లోని భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వారు శంకర్‌పల్లి పట్టణానికి చెందిన బారాది లావణ్యకు సోమవారం హైదరాబాద్ లో డాక్టరేట్ అందజేసింది. గణిత శాస్త్రంలో ఆమె సమర్పించిన ఫినైట్ ఎలిమెంట్ అనాలిసిస్ ఆఫ్ కన్వెక్టివ్ హీట్ అండ్ మాస్ ట్రాన్ ఫర్ ఆఫ్ కాపర్ ఆక్సైడ్ – వాటర్ నానోఫ్లూయిడ్ త్రూ ఛానెల్స్ విత్ గ్రూవ్ అనే పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. ప్రస్తుతం ఆమె బేగంపేటలో సెంట్. ఫ్రాన్సిస్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీలో గణిత శాస్త్ర లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తుండగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా శు భాకాంక్షలు తెలిపారు.

# కొమరం భీం కాలనీ గుడిసె వాసులకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు పోరాటం ఆగదు

**ప్రజా ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ప్రజలు కనబడటం లేదా?**

**జిల్లా మంత్రులు రయ్ రయ్ మంటూ పర్యటనలు కాదు ప్రజా సమస్యలు పట్టించుకోండి.**

**ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో గుడిసె వాసుల పాదయాత్ర**

**సిపిఎం రాష్ట్ర నేత పోతినేని సుదర్శన్**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 22: కొమరం భీం కాలనీవాసులకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం ఆగదని,ఇది ఆరంభం మాత్రమేనని జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న గుడిసె వాసుల గోస కనబడడం లేదా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రశ్నించారు. చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వెంకటేశ్వర కాలనీ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పదిహేను కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులర్పించి పాదయాత్రను ప్రారంభించారు.మహిళలు బతుకమ్మలను ఎత్తుకొని గుడిసెల బతుకమ్మకు ఇల్లు ఇవ్వాలని నినాదాలు చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం దగ్గర సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో పోతినేని మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా నాలుగు వందల యాభై మంది పేద కుటుంబాలు గుడిసెలు వేసుకొని కనీస మౌలిక సదుపాయాలు లేకుండా నివాసం ఉంటే ఏ ఒక్క ప్రజాప్రతినిధి కూడా పట్టనట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కొమరం భీం కాలనీవాసులు ఈ జిల్లా ప్రజలు కారా? వారికి ఇందిరమ్మ పథకం వర్తించదా? అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తామని ఆరేళ్లు కాలయాపన చేసి చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్న వీరి బాధలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇల్లు నిర్మించే వరకు కనీసం తాగడానికి మంచినీళ్లు కరెంటు సౌకర్యం కల్పించమని అధికారులను స్థానిక ప్రజాప్రతినిధులను కలిసిన కనికరం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.నీటి కోసం సెలెమెలు తవ్వుకొని అవే నీళ్లు తాగుతున్న ప్రభుత్వానికి కనీస మానవత్వం లేకుండాపోయిందని విమర్శించారు. చీకటిలో జీవితాలు గడుపుతూ ఎండ వాన చలిలో గత్యంతరం లేక అక్కడే నివాసం ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాములు తేళ్లు పురుగుల మధ్య తమ జీవనాన్ని కొనసాగిస్తున్న అధికారులకు మాత్రం చీమకుట్టినట్లుగా కూడా లేదని పేద ప్రజల ఓట్లపై ఉన్న ప్రేమ వారి జీవితాలపై పాలకులకు లేదని విమర్శించారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు రయ్ రయ్ మంటూ సుడిగాలీ పర్యటనలు ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు చేసిన మేలు ఏంటని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే పేదల తరఫున పనిచేసే పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచారని ఎమ్మెల్యే చొరవ చూపించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే విధంగా సహకరించాలని కోరారు. ఈ పాదయాత్ర ద్వారా అయినా జిల్లా మంత్రులకు ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆ తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.

**గుడిస వాసులకు అండగా ఎర్రజెండా ఉంటుంది**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

కొమరం భీం కాలనీ లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఎర్రజెండా అండగా ఉంటుందని వారికి ఇళ్ల స్థలాలు దక్కేవరకు ఎంతటి పోరాటకైనా పోరాటానికైనా వెనకాడబోమని ఇళ్ల స్థలాలు సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలియజేశారు.

**గుడిసె వాసులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా మంత్రులకు ఈ జిల్లాలో పర్యటించే అర్హత లేదు**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్**

కొమరం భీం కాలనీ లో నివాసముంటున్న పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేంతవరకు ఈ జిల్లాలో ఉన్న మంత్రులకు జిల్లాలో పర్యటించే నైతిక అర్హత లేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ లు అన్నారు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసి పక్కా ఇల్లు నిర్మించకపోతే కలెక్టర్ కార్యాలయం దగ్గరే వంటావార్పు కార్యక్రమం పెట్టి అక్కడే నివాసం ఉంటామని దీనికి ఈ జిల్లా మంత్రులే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. గుడిసెలు దక్కేవరకు సిపిఎం పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని వారి తరఫున పోరాటాలు నిర్వహిస్తూ వారికి ఇల్లు దక్కేలాగా కృషి చేయడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తామని అందుకు భవిష్యత్తులో జరిగే పోరాటాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ఓ ఎస్ డి వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ప్రజల వ్యక్తిగత దరఖాస్తులు కలెక్టర్ ఆఫీసులో అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ కొండబోయిన వెంకటేశ్వర్లు పద్మ నాయకులు తులసిరామ్ ఈశం నరసింహారావు అభిమన్యు నందిపాటి రమేష్ కె హెచ్ ప్రసాద్ ఎం ఎస్ ప్రకాష్ శ్రీరాములు సత్య నిరంజన్ జలాల్ ముత్తేష్ ప్రశాంత్ బాలకృష్ణ రాములు రఘు సంధ్య జ్యోతి అరుణ నాగమణి వెంకటేష్ రుహీనా తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు లేక వెలవెలబోతున్న బస్తీ దావకాన అధికారుల నిర్లక్ష్యం

**ఫార్మసిస్ట్ తోనే కాలం వెలదీస్తున్న బస్తీ దావకాన**




వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 23 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రెండో వార్డ్ లో గోదాం గడ్డ సమీపంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాడవాడలా వైద్యాన్ని అందజేయాలని ఉద్దేశంతో బస్తీ దవఖానాలను ఏర్పాటు చేశారు కానీ ప్రజలకు వైద్యం అందించడానికి డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు రెండో వార్డ్ లోని బస్తీ దవాఖానా లో గత రెండు నెలలుగా డాక్టర్ లేదు అక్కడ పనిచేస్తున్న డాక్టర్ బదిలీపై వెళ్లగా అప్పటినుండి కూడా కనీసం డాక్టర్ నియమించడం లేదు ఫార్మాసిస్టుతోనే కాలం వెళ్లదీస్తున్నారు ఏదైనా ఇబ్బంది ఉందని వస్తే ఫార్మసిస్ట్ కేవలం తనకు వచ్చిన వైద్యంతో వైద్యం చేస్తున్నారు మరి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బసీదావకాన ప్రజలకు అందకుండా పోవాల్సిందే నాని ప్రజలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే అక్కడ సిబ్బంది లేదు ఉన్న ఒక్క ఫార్మసిస్ట్ ఆమె ఏం చేయలేని పరిస్థితిలో ఉంది మరి వైద్య అధికారులు ప్రజలకు నాణ్యమైన మంచి వైద్యం అందిస్తామని చెప్పి మరి బస్తీ దావకణలో ఎందుకు డాక్టర్ నియమించలేకపోతున్నారు కారణం ఏంటి అని హుస్నాబాద్ పట్టణ ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా వైద్యశాఖ అధికారులు మేల్కొని రెండో వార్డ్ లోని బస్తీ దావకణలో డాక్టర్ను మరియు సిబ్బందిని నియమించాలని రెండో ప్రజలు మరియు హుస్నాబాద్ పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు దీనిపై అధికారులు రాజకీయ నాయకులు చొరవ తీసుకొని బస్తీ దావకానను గాడిలో పెట్టే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు తమ యొక్క అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు

# బతుకమ్మ దసరా రామ్ లీలా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**అన్ని శాఖలు సమన్వయం చేసుకొని పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునే విధంగా చూడాలి**



వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 23 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు మంత్రి పొన్నం ప్రభాకర్ బతుకమ్మ దసరా రామ్ లీలా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు అంతేకాకుండా బతుకమ్మ ఉత్సవాలపై ఎల్లమ్మ చెరువు కట్టపై జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలు దేవీ నవరాత్రులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క సూచనలతో సంబంధిత శాఖలు పండుగలు ఉత్సవాలు జరుపుకోవడానికి అన్ని ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు అంతేకాకుండా ఎల్లమ్మ చెరువుగట్టు పై జిల్లా అధికారులు మరియు పంచాయతీరాజ్ కారులను గ్రామ కార్యదర్శులను గ్రామ పరిపాలన అధికారులను ఏర్పాటులపై వివిధ వివరాలను అడిగి తెలుసుకున్నారు కాకతీయుల కాలం నుండి చారిత్రాత్మక హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయం బతుకమ్మ పండుగ ఉత్సవాలకు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం తరఫున కల్పిస్తామని అన్ని పార్టీ నాయకులను పిలిచి అందరితో సమీక్షించి ఉత్సవాలను ఘనంగా జరిగే విధంగా అందరి సలహాలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు బతుకమ్మ పండుగ మరియు రామ్ లీలా దసరా ఉత్సవాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై అన్ని శాఖలతో ఎప్పటికప్పుడు మాట్లాడతానని అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా చూసుకుంటానని తెలియజేశారు త్వరలోనే ఎల్లమ్మ చెరువు సుందరిని కరణ పనులు అయిపోతాయని ఎల్లమ్మ చెరువు ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఈ పది రోజులు ప్రజలంతా మంచి వాతావరణంలో ప్రశాంతంగా ఆనందోత్సవాల మధ్య పండగలు జరుపుకోవాలని అన్ని శాఖలు మహిళలకు బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఏ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని బతుకమ్మ తెలంగాణలోని అతి పెద్ద పండుగని ఈ పండుగను అందరం విజయవంతం చేద్దామని ఈ సందర్భంగా తెలియజేశారు మరియు తెలంగాణలోని ప్రజలందరికీ బతుకమ్మ నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మరియు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలను ప్రారంచిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 25 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్

హుజూర్ నగర్ సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి)



హుజూర్ నగర్ సీతారాం నగర్ లో కనకదుర్గమ్మ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి సంబంధించిన కాల్వకట్ట బజార్ లో డేర్ అండ్ డాషింగ్ యూత్, రామాలయం ముందు శ్రీరామ యూత్ , ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ముందు సీతారాం నగర్ యూత్ , సంపంగి నరసింహ ఇంటి వద్ద నవ యువత యూత్ ఆధ్వర్యంలో గల నాలుగు విగ్రహాలను కొబ్బరికాయ కొట్టి, పూజ కార్యక్రమాలు ప్రారంభించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి 25 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద పండుగ ఐన బతుకమ్మ పండుగ తో పాటు గా,11 రోజుల పాటు జరుగు దుర్గామాత దసరా ఉత్సవాల్లో భాగంగా, మండపాలలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని, భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పండగను ఘనంగా నిర్వహించాలని, ఆయా కమిటీ సభ్యులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా కులమతాలకు అతీతంగా పండుగను విజయవంతం చేయాలని వారు కోరారు , కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా ఈరోజు కోదాడ రోడ్డులో గల అభయ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఊరేగింపుగా మేళ తాళాలతో, టపాసుల మోతలతో తీసుకో రావడం జరిగిందని, విగ్రహాల వద్ద ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలకు, చిన్న పిల్లలకు ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించ నున్నామని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓర్స్ వెంకన్న తోట ఉపేందర్, తోట ఉపేందర్, పిల్లి శివశంకర్ ,వెన్నం శ్రీను,వెన్నం నరసింహారావు మూలకలపల్లి రాము, తురక రమేష్, గణపరపు సైదులు, గుండెబోయిన నవీన్, గణపారపు గోపి, ధార నరసింహారావు, బడేటి లింగరాజు, గండు సతీష్, కన్నెబోయిన నవీన్, చక్రాల గోపి, చారు గాండ్ల వెంకటేశ్వర్లు, రావులపాటి సైదులు,సంపంగి రాము, పెండుర్తి సతీష్, కొమరబోయిన వెంకట్, కోడి వినయ్, చిక్కుల సాయికుమార్, పెద్ద సంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు..



## కొనసాగుతున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు

### వీధులను శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

హుజూర్‌నగర్ సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోని 4, 5 వార్డ్ లో శ్రీనివాస దియేటర్ ప్రియదర్శిని కళాశాల బజారులో సోమవారం మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలలో భాగంగా వీధులను శుభ్రపరిచి, డ్రైజిలలో పూడిక పనులు చేపట్టి రహదారుల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. పేరుకుపోయిన చెత్తకుప్పలను డంపింగ్ యార్డ్కు తరలించారు. అనంతరం డ్రైనేజీలపై బ్లీచింగ్ ఫౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ ఎమ్. అశోక్, పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, జవాను లు శేఖర్ రెడ్డి సీతారాములు శ్రీనివాస్ వెంకటేశ్వర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం పట్టివేత

టేకుమట్ల (వాయిస్ టుడే): మండల పరిధిలోని గర్మిళ్లపల్లి గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ మరియు పౌర సరఫరాల శాఖ అధికారులు పట్టుకున్నారు. జూకల్ గ్రామానికి చెందిన వ్యక్తి బొలెరో ట్రక్ వాహనం లో 35 క్వింటాల రేషన్ బియ్యం ఉన్నట్టు గుర్తించారు. ఈ తరుణంలో వాహనాన్ని మరియు డ్రైవర్ ను టేకుమట్ల పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేసారు.

## స్మశానం కు వెళ్ళే రహదారి స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### ఆర్డీఓ శ్రీనివాసులు కు కాలనీవాసుల వినతి



హుజూర్‌నగర్ సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని గోవిందపురం కాలనీ స్మశాన వాటికకు పోయే దారిని ఆక్రమణ చేసి రోడ్డును ధ్వంసం వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కాలనీవాసులు ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. కాలనీ వాసుల వినతి మేరకు రెవెన్యూ ఆర్ఐ షరీఫ్, రెవిన్యూ విలేజ్ అధికారి జానీపాషా లు స్మశాన వాటిక రోడ్ మార్గాన్ని, ధ్వంసం చేసిన రోడ్ ను పరిశీలించి నివేదికను ఉన్నతాదికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ రాయల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ఉండేటి రాజా బొల్లేదుధనమ్మ, పాశంకోటమ్మ దేవిశెట్టివేణు, నరసింహారావు ధనుంజయ దాసరి రాములు నరేష్ కంకనాల పుల్లయ్య గొట్టిముక్కుల రాములు ఊదరిపార్ధు గొర్రెవీరబాబు ఇట్టిమల్ల రవి నాగయ్య శిరంశెట్టి గోపి భూక్య వెంకట్ తుమ్మకొమ్మ అరుణ్ బండిక్రాంతి బండిసదాశివ దగ్గుపాటిమహర్ష కలమ్మ రెంటాలకోటి తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీలో చేరిన న్యాయవాది పిడమర్తి చంద్రయ్య

హుజూర్ నగర్ సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజుర్‌నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, అడ్వకేట్ పిడమర్తి చంద్రయ్య , కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, అలాగే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు సమక్షంలో,సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ శాఖ వారిని సాదరంగా ఆహ్వానిస్తుందని అలాగే భారతీయ జనతా పార్టీ శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా అంత్యోదయ స్ఫూర్తితో, అదేవిధంగా దేశాన్ని అభివృద్ధి చేయడం కోసమే పనిచేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ఎంతో మంది ప్రముఖులు, మేధావులు భారతీయ జనతా పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని వారందరికీ కూడా సాగర స్వాగతం పలుకుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు.

# కర్ర శ్రీహరి సేవలు మరువలేనివి ఆయనెప్పుడో ప్రజల గుండెల్లో ఉంటారు

### హుస్నాబాద్ నియోజకవర్గం ఒక మంచి నాయకుని కోల్పోయింది ఐలేని మల్లికార్జున్ రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 23 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈ రోజున హుస్నాబాద్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా లో కర్ర శ్రీహరి ఆత్మీయులు మరియు అభిమానులు ఆధ్వర్యంలో కర్ర శ్రీహరి సంతాపసభ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కర్ర శ్రీహరి ప్రజా ఆదరణ పొందిన నాయకులు తెలంగాణ ఉద్యమాలో కీలక పాత్ర పోషిచిన నాయకులు కర్ర శ్రీహరి హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుల కర్ర శ్రీహరి మరణం హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు తీరని లోటు

కర్ర శ్రీహరి ఆశయాలను కొనసాగిస్తాం కర్ర శ్రీహరి ఆత్మీయులు అభిమానులు కర్ర శ్రీహరి దాదాపు సుదీర్ఘ%శీ%గా 40 సంవత్సరాల పైగా రాజకీయాలలో వుండి హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించి ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకులు కర్ర శ్రీహరి



అని తెలుపుతున్నాం సంతాపసభ లో పాలుగోన్నా పలు పార్టీ ల నాయకులు మాట్లాడుతు కర్ర శ్రీహరి ఒక నిబద్దత గల నాయకులు మరియు రాజకీయా లలో నిజాయితీగా ప్రజలకు సేవలు అందించిన నాయకులు కర్ర శ్రీహరి కోహెడ మండలం లో ఎమ్ పిపి గా జడ్ పి టి సి గా పదవులలో పని చేసినారు చివరకు ఇ%శీ%దుర్తి నియోజకవర్గం ఉన్న కాలం లో ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓడి పోయిన కుడా ప్రజా సేవలు అందించినారు వారి అనుకున్న పద వులు రాకున్నా హుస్నాబాద్ ప్రాంత ప్రజల ఆదరణ పొందిన నాయకుడిగా పేరు తెచ్చు కున్నారు వారి సేవలు హుస్నాబాద్ ప్రాంత ప్రజలు ఎప్పటికి మరిచిపోలేరు అని తెలుపారు కర్ర శ్రీహరి ఆశయా లను ముందు తర రాజకీయ నాయకులు కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య అయిలేని మల్లికార్జున రెడ్డి అన్వార్ ఆకుల వెంకట్ అక్కు శ్రీనివాస్ బద్ది పడిగే రాజీ రెడ్డి పందిళ్ళ శంకర్ ఎగ్గిడి ఐలయ్య కాన్నోజు రామకృష్ణ కోహెడ కొమురయ్య ఆడెపు లక్ష్మి నారాయణ మెదిని వెంకట స్వామి కురువెల్లి శ్రీనివాస్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ బుర్ర వెంకన్న మల్కి రెడ్డి మొహరెడ్డి మేకల వికాస్ యాదవ్ బొజ్జ హరీష్ వీర్ నారాయణ శ్యామ్ గౌడ్ వెంకటేష్ బత్తుల రవీందర్ బత్తుల జీవన్ తదితరులు పాలుగోన్నారు.



## మన బతుకమ్మకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు!

### ఆల్ఫోర్స్‌లో అంబరాన్నింటిన బతుకమ్మ సంబరాలు

### ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-22 వాయిస్ టుడే: సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక గా నిలిచే తెలంగాణ బతుకమ్మకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు దసరా బతుకమ్మ వేడుకలను ప్రత్యేకంగానిర్వహించారు .ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైనదని ఇరుగుపొరుగు వారితో కలిసి నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఎంతో ఆనందంగా గడుపుతారన్నారు దీంతో వారి మధ్య స్నేహ సంబంధాలు బలపడతాయన్నారు. అలాగే ముందస్తు దర్శనం వేడుకలను జమ్మి పూజతో పాటు రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పండుగ ఏదైనా పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిపేందుకు ఆల్ఫోర్స్ లో ఘనంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం పేర్చిన బతుకమ్మలను మధ్యలో పెట్టి బతుకమ్మ ఆటను మహిళలు, పిల్లలు పాల్గొని సంతోషంగా గడిపారు వారితోపాటు అధినేత నరేందర్ రెడ్డి బతుకమ్మ వేడుకలో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు . తీరొక్క చీరలతో తయారు చేసిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు..




## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఐపిఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-22 వాయిస్ టుడే: రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ కృష్ణప్రియ తెలిపారు. ఎన్నికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కరీంనగర్ లో జరిగిన షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొన్నారని, వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎస్ నిఖిల్, ఏ అద్వైత్, ఎం అక్షిత్, సాయి చరణ్, డి ప్రియదర్శిని, పి లికిత, జి గాయత్రి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలు ఈనెల ఇరవై రెండు ఇరవై మూడు ఇరవై నాలుగు తేదీలలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్,మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..



## సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం

హుజూర్‌నగర్ సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేసారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంలాంటిదని, విద్య వైద్య రంగాలకు మంత్రి ఉత్తమ్ చేస్తున్న కృషి పట్ల నియోజక వర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు, జక్కుల మల్లయ్య, కోలమట్టయ్య, నందిగామ సైదులు, బొడ్డు గోవిందరావు కోల శ్రీనివాస్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి రూపంలో అమ్మవారు



రాయికల్: వాయిస్ టుడే : రాయికల్ మండలంలోని మహితాపూర్ శ్రీగిరి పర్వతంపై కొలువు దీరిన శ్రీ కనక దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ అర్చకులు క్యాసనూరి మఠం జగదీశ్వర్ ఆధ్వర్యంలో మొదటి రోజు ఉత్సవ విగ్రహన్ని గ్రామంలోని పురవీధుల్లో భక్తుల దర్శనార్థం ఊరేగించారు.అనంతరం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, నిత్యకుంకు మార్చన, సప్త మాత్రికలు, అంకురార్పణ, షోడ శోపచార పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బేతి సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాజనాల మధుకర్, ఉపాధ్యక్షులు వంగమల్లయ్య, కోశాధికారి నాగిరెడ్డి రఘుపతి, మాలధారణ స్వాములు,భక్తులు పాల్గొన్నారు.